## ۵۶۔ یہ خاموشی کیوں؟

سمیرکا ہو، تو یوں خاموش سی کیوں رہتی ہو؟

کیا تمہیں ڈر ہے ہواؤں میں میں بکھر جاؤ گی
دے کے خوشبو کو فضاؤں میں بکھر جاؤ گی
سچ تو یہ ہے کہ ذرا اور نکھر جاؤ گی
سمیرکا ہو، تو یوں خاموش سی کیوں رہتی ہو؟
آج تک لگتی رہیں مجھ کو پہیلی کی طرح
کاش چھو جاؤ کبھی دل کو سہیلی کی طرح
میں کلاکار کی بے رنگ سی تصویر سہی
اور تم رنگ کی اور روپ کی تحریر سہی
تم کو چھو کر میں معطر ہی تو ہو جاؤں گی
رنگ اور نور سے، بہتر ہی تو ہو جاؤں گی
گر یہ خوشبو ہے تو آنچل سے چھلک جائے گی
رنگ و خوشبو سے زمانے میں مہک جائے گی
اپنی ہستی سے زمانے میں بھرو تازہ مہک
دور تک آنکھ میں زندہ رہے مستی کی دمک

سمیرکا ہو، تو یوں خاموش سی کیوں رہتی ہو؟

Poet : Dr. Sadiqua Nawab 'Saher'

Mumbai

Translation : Ar. Lubna Nawab

Why This Diffidance ?

A blossom, that's you. And yet so diffident.
Are your affraid of withering away by winds as an occurence?
You would savour the breeze with your fragrance.
And certainly would enhance your exhuberence.
A blossom, that's you. And yet so diffident.
Until now, you as an enigma, was my anticipation.
I wish you would touch my heart like a friend, with affection.
I might be like a painter's colourless creation.
And you might be the epitome of beauty and adoration.
Me, with fragrance your touch will impregnate.
My beauty and glow it shall ameliorate.
If this is your perfume then it shall brim over.
To spread its essence far and wide it will endeavour.
Fill this world with the freshness of your tenor.
And the spirit of your life shall sparkle in our eyes forever.
A blossom, that's you. And yet so diffident.

# KAHANI KOI SUNAO MITASHA

***Introduced by : Ar. Lubna Nawab***

***Author : Dr. Sadiqua Nawab 'Saher'***
***Mumbai***

"Kahani Koi Sunao Mitasha" is Dr. Sadiqua Nawab Saher's first novel and one of her 14 books. This book has been wirtten in Urdu and Hindi and published in India as well as in pakistan. Translation has been published in Telugu so far. The Telugu translation of this novel is by Dr. S. Haseena Begum, Assistant Professor at Tirupati University. Telugu Version was released recently by the joint efforts of Mukta- A Telangana Womens Collective, Poet Tasneem Jowhar and other prominent Urdu literates of hyderabad at Golden Threshold.

The book has been written in a very easy language for everyone to understand. The novel is a story of a girl who not only had to struggle in the male dominated society but also had to brawl through the women's world. In India besides religion, the traditions, the way of living, the attire, the dialect always intercept each other at some level or the other. This novel shows how the consciousness and the emotions of a Christian Girl brought up in inda are completely indianised. The girl who represents the 'Khichdi' culture of India, lives it as well as tolerates it. She gets her share of pain and pleasure of being a woman. A lot of research on traditions, cultures and history has gone into the construction of this novel. The typical indian woman submits to the circumstances, but the girl Mitasha sometimes flows with the winds of change but at times fights with all her strength. This novel reminds us of all those Mitashas who get tired of all the struggle in their lives but then every time they have to face another challange they are ready to start afresh.

This novel was written with a very modern technique. It has come to be known as very bold as it touches some delicate and sensitive aspects of human psychology. According to Sahitya Academy Award winner Salaam Bin Razzak. "There have been a very few names noticable in women wirters like Ismat Chughtai & Kurratual Ain Hyder. And looking at Dr. Sadiqua

Nawab Saher's multidimensional capabilities, there is hope that she will be the torch bearer for the traditions of Ismat Chughtai and Kurratul Ain Hyder. Due to the linguistic character and the detailed descriptions, the reader is not only encompassed from beginning to end but also is overcome by pain. The central character of the novel 'Mitasha' drowns and comes up with each wave. Even after the novel is finished Mitasha keeps knocking on the intellect of the reader."

The author takes us through a lot of cities in inda throughout the novel. Her talent screams out from the way cities have been described where the reader feels as if he/she is actually standing at that particular spot. The sounds, the smells, the landscapes and the people all come alive through Dr. Sadiqua Nawab 'Saher's pragmatic approach. The descriptions compel us to imagine the ambience right to the level of the weather at any particular place in the novel. We as Indians realize that these everyday bhajans and azaans are a part of our culture. On reading this novel too one realizes that the smells and the sounds are infact an inseparable part our culture and are definitely our identity.

The novels magnitude of characters in fact enhances the story line and makes us relate to the central character 'Mitasha'. The beauty of this novel is that the story flows in an almost poetic manner and never lets the reader feel confused or stranded. The novel also handles the political history of India almost diplomatically. Without getting into any controversial topics but almost brushing by them. it reminds us of those occurrences and also lets us keep our own opinion about it instead of being bogged down by the author. What sets Dr. Sadiqua Nawab's novel apart from most novels is that she does not judge the decisions of Mitasha. Even when she leaves her family and even when she decides to deceive them by letting them think that she is dead. The way the events unfold, makes us feel that it was a natural thing to do. The reader gets a " I would have done the same thing" feeling. The climax shows us how life comes to a full circle and gives the reader a new hope, leaving us with a sense of relief.

To conclude: the novel is easy to read and as natural as our breath. No where do we feel that it's just a book or that this doesn't happen in real life.

The novel has been very big sucess in the world of Urdu fiction. It has been rightfully awarded multple times by various Hindi and Urdu Academics across the country some of which have been listed below.

1. ‘Jainendra Kumar Puraskar’ for her Hindi novel “Kahani Koi Sunao Mitasha” by Maharashtra State Hindi Sahitya Academy.
2. “Kul-Hind Award’ for her Urdu novel “Kahani Koi Sunao Mitasha” by Uttar Pradesh State Urdu Sahitya Academy.
3. ‘Rashidatul Nissa Award’ by Bihar State Urdu Sahitya Academy.
4. ‘Yuva Lekhak Prakashan Samman’ by Bharatiya Bhasha Parishad, Kolkatta.

**GUEST PAINTER**

***Cheryal Vanajakka :*** The Vibrant colourful works of Cheriyala Painters reflect the cultural complexities of ordinary Telanganites. Their technical skills and creative reflections on the canvas, the greater intensity in the organic metaphors, the rural wisdom in their perceptions and the local visions in their thematic frames show the cultural values and ethos that shape the unique aesthetic ideas of Telagana Region.



తెలంగాణ చిత్రకళకు పునాది వేసిన చెర్యాల చిత్రకళను తరాల నుంచి

# బాత్‌చీత్ : 2009 ఉద్యమ అనుభవాలు



# ఉద్యమాల్లో నా ప్రవేశం

**కనక సుగుణ**

అధ్యక్షులు, ఆదివాసి మహిళా సంఘం, ఆదిలాబాద్

1993లో భుజంగరావుగారు ఎపిటిఎఫ్ ఆర్గనైజేషన్ కొరకు పర్యటిస్తున్న క్రమంలో మా పాఠశాలకు వచ్చారు. గిరిజన విద్యార్థుల గురించి మాట్లాడుతున్న క్రమంలో మా ఉపాధ్యాయులు నా కుటుంబ జీవనవిధానం గురించి, నా పేదరికం గురించి చెప్పడంతో పాటు నా చదువు కూడా ఆగిపోయే పరిస్థితులతో ఉంది అని చెప్పడంతో భుజంగరావు గారు వేరే మార్గాంతరం తోచక నన్ను పెళ్ళిచేసుకోవడం జరిగింది.

అప్పటికే ఆయన ఉద్యోగి. ఎపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి, ఆయన విద్యార్థి దశనుండి కూడా పిడిఎస్‌యు విజృంభణలో పనిచేసేవారు. నాకు ఆయన చేసే కార్యక్రమాల పైన మక్కువ కలిగింది. ఎందుకంటే మా తాత, మా తండ్రి, పితంబరావు (మం. జన్నారం, తపాలపూర్) దొరగారి దగ్గర పాలేర్లు. వాళ్ళ భార్యలు కూడా అక్కడే కూలీలు. వారు దొరతనంలో ఎంత అణచబడ్డారో, వారి సాధకబాధకాలు నాకు అనుభవంలో తెలుసు. అందుకే నన్ను ఆయన (భుజంగం) ఆవేదన, ఆలోచన కదిలించినై. ఆయన నిరంతరం అణిచివేయబడిన బడుగు వర్గాల కోసం తపనడేవారు. ఆయన విధానాలు నా ఆలోచనలను ప్రేరేపించాయి. నేను కూడా పేదవారికి నావంతు చైతన్యం చేయాలి, వారి విముక్తి కోసం పని చేయాలని నాకు ఆలోచనలను వచ్చినాయి. అప్పటికి నేను చిన్నదానిని. నా ఆలోచనలను అమలుపరచుటలో నేను ఏమి చేయకుండనే మనసులోనే మధనపడుతుండేదానిని. అంతలోనే మా ఉపాధ్యాయుల సమక్షమున ఆయన అభిమానంతో "నీవు విద్యార్థి సంఘాలలో పనిచేస్తే నీకు నేను తోడు ఉండి సహకరిస్తాను" అని నన్ను ఉత్సాహపర్చినారు. సరే పనిచేస్తాను అని చెప్పడంతో, నన్ను ఉత్సాహపరుస్తూ ఎన్నో విషయాలు చెప్పేవారు.

అంతలోనే మా గ్రామం 1995లో వనసంరక్షణ సమితి (వి.ఎస్.ఎస్.) ఏర్పాటైయింది. గిరిజనులందరు అటవీ భూముల్లో మొక్కలు నాటేవారు. మిగలు భూమిని పొదలు కొట్టి వ్యవసాయం చెయ్యడానికి దున్నుకోవాలనుకున్నాం. అప్పుడు ప్రజలను (దున్నేవారిని), మా వాళ్ళను అరెస్టు చేసినారు. అప్పుడు నాకు ఒక పార్టీ అండ ధైర్యము. గ్రామస్థుల బలముతో అటవీశాఖ మరియు పోలీసులను ప్రతిఘటించి "మళ్ళీ మీరు మా వద్దకు వస్తే చాలా తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. ఆడామగా తేడా లేకుండా మిమ్ములను తరుమవలసి వస్తుంది. ఖబడ్దార్" అని ముందుండి కొట్లాడినాను. అప్పుడు నాకు ధైర్యం వచ్చింది. అప్పుడు నాకు 'ఎక్కడికైనా పోయి మాట్లాడగలను, నాకు మాట్లాడవస్తుంది' అని విశ్వాసం పెరిగింది.

1995 సంవత్సరములో ఫిబ్రవరి నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిగా ఎంపిటిసి వ్యవస్థ మొదలైనది. అప్పుడు ఎంపిటిసిగా గ్రామం మర్రిమడుగు, మండలం జన్నారం నుండి పోటీకి పార్టీ (జె.ఎస్.) అనుమతితో (కా॥ రాయమల్లు, రాజేందర్ ఎఐఎఫ్‌టియు, ఇంక ఇద్దరు అజ్ఞాతవ్యక్తులు) మా ఇంటికి వచ్చినారు. పోటీచేసే విధానాలు, ఇతర అంశాలు మాట్లాడి

నన్ను పోటీలో దించినారు. ఎన్నికలలో మండలంలోనే పదిమంది ఎంపిటిసిలలో అందరి కంటే 800 ఓట్ల మెజార్టీతో మండలంలో మొదటిదానిగా గెలిచినాను. నాపై పోటీ చేసిన ముగ్గురికి డిపాజిట్ కూడా దక్కలేదు.

గెలిచినప్పటి నుండి ఒక ప్రజాప్రతినిధిగా కాకుండా నేను ఒక ప్రజా నాయకురాలిగా నా మనస్సులో ఫీలయేదానిని. ఏదైనా ప్రజాసమస్యలు ఉంటే ఒకరకమైన ఆవేశముతో సమస్యపై రాజీ లేకుండా బాధితులతో కలిసి కొంతమందిని పోగుచేసి మద్దతుగా తీసుకొని వెళ్ళి లొల్లిపెట్టి సమస్యలను సాధించేదానిని. కాని అధికారులు, పురుషాధిక్య ఆధిపత్య ధోరణితో కొన్ని పనులను చేయకుండానే కావలసి పనులు అపేవారు. ఆ విధానాలతో నాకు వ్యవస్థ మీద ఒక విధంగా కసి పెరిగింది. అయినా పట్టుదలతో నా గ్రామప్రజల క్షేమాలను ఎప్పటికప్పుడు చూస్తూ వారితోనే కలిసి ఉండేదానిని. ప్రభుత్వ ఫండ్స్ అంతా కూడా ప్రజల సమక్షములోనే ఖర్చుచేసి పనులు పూర్తిచేసేదానిని. లాభాలన్నీ వారికే చేరేందుకు శ్రమించేదాన్ని.

"తెలంగాణ జన సంఘటన" బీడీ కార్మికసంఘం ఆదివాసి మహిళాసంఘంలో పాల్గొనేదానిని. నేను నా భాగస్వామి (భుజంగరావు) ఎక్కడ ఏ సందర్భం, ఏ సమావేశాలలో ఎలా మాట్లాడాలి అని ముందుగానే చర్చించుకునవాళ్ళము. దాని ప్రకారమే సభలలో మాట్లాడేదానిని. 1999లో నా భాగస్వామికి ఉద్యోగరీత్యా ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ జరిగినది. అప్పటికి నాకు ఇద్దరు పిల్లలు. పెదబాబు పేరు విప్లవ్ కుమార్, రెండవవాడు సాయుధ కిరణ్, 5, 3 సంవత్సరాల చిన్నపిల్లలు. వాళ్ళను చదివిపిస్తూ, నాకు కూడా చదువుకోవాలని కోరిక కల్గింది. చదువుకొన్నాను. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తిచేసిన. ఇదే క్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలుగా అయినాను. 2001లో "తెలంగాణ జన సంఘటన" అధ్వర్యాన ఉట్నూర్ బహిరంగసభ నిర్వహించాం. ముఖ్య అతిథులు ప్రొ॥ కోదండరాం, ప్రొ॥ జయశంకర్ మరియు అరుణోదయ సంస్కృతి సమాఖ్య సంతోష్, పుష్పలత, వెంకట్ పాటలతో విజయవంతం చేశారు.

ఈ సభకు భుజంగరావు అధ్యక్షత వహించినారు. ఈ సభలో నన్ను తెలంగాణ అదివాసి జిల్లా అధ్యక్షురాలిగా కీ॥శే॥ ప్రొ॥ జయశంకర్ గారు సభ సమక్షంలో ఎన్నుకొని ప్రకటించడం జరిగింది. అప్పుడు బాధ్యత పెరిగినదని భయపడినాను. అప్పటి నుండి తెలంగాణ ఉద్యమానికి అంకితమై వారు నమ్మి ఇచ్చిన బాధ్యతను కొనసాగిస్తూ తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకొనిపోవడంలో నా వంతుకృషి చేస్తూనే ఉన్నాను.

## ఉద్యమాల్లో నా పాత్ర – అనుభవం

తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన పుస్తకాలు చదవడం, ఉద్యమం ఉధృతమైన పరిస్థితులు; కరపత్రాలు, పుస్తకాలు రావడం; వాటిని చదువుతూ సహచరునితో చర్చలు; మా పిల్లలతో కూడా తెలంగాణ ప్రజా ఉద్యమాలు, దోపిడీలు, ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలు స్థానిక సమస్యలు, ఆదివాసి వనరుల దోపిడి వీటన్నింటిని సమీక్షించేవాళ్లము. పిల్లలతో కలిసి కుటుంబమంతా ఇంటిలో వాదోపవాదాలు – రాజకీయ తరగతులు, చర్చావిధానము ద్వారా ప్రతిరోజు సాయంత్రం, ప్రతి ఆదివారం ప్రజా రాజకీయాలే మాట్లాడేవాళ్ళము. ఇదే మా చైతన్యంగా మాది మేమే భావించుకుంటున్నాము. నేను నా స్వతంగానే

మహిళా సమావేశాలు ఏర్పర్చి మహిళా దినోత్సవాలు చేసేదానిని. ఇంటికి వచ్చిన తరువాత పిల్లలతో ఉద్యమం గురించి మాట్లేడేవాళ్ళము. అప్పటి నుండే తెలంగాణా ఉద్యమ కార్యక్రమాలు వస్తే ఇంటిల్లిపాది తెలంగాణ, ఇతర ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నాం. ఎక్కడ కార్యక్రమం జరిగితే మాకు అందిన సమాచారం మేరకు అయా ప్రాంతాలకు వెళ్ళేవాళ్ళము.ఉ ద్యమాల్లో కొన్ని సందర్భాలలో నాయకత్వం వహించే వాళ్ళము. నేను ముందుండి ఉద్యమాలను కొన్నిసార్లు నడిపేదానిని. కొన్నిసార్లు మా ఇద్దరిమధ్య ఘర్షణ జరిగేది. ఉపన్యాసం సరిగా ఇవ్వలేదని, ఎజెండా పెట్టి మాట్లాడలేదని వాదులాడేవాళ్ళం.

తెలంగాణ ఆదివాసి ఉద్యమాల కార్యక్రమాలు చేసినా అవి చెప్పుకునేంత దశకు రాలేదు. వ్యక్తులుగా చిన్ని చిన్న సమావేశాలు, లేదా మహిళలు సమావేశం అయిన సందర్భంలో నాకు అవకాశం వచ్చినపుడు మాట్లాడేదానిని. మహిళలను జమ చేసి వారి సమస్యలతో పాటు తెలంగాణ గురించి కూడా చెప్పి ర్యాలీలలో భాగస్వాములను చేసేదానిని. ఈ మధ్య 2009 నుండి ఉధృతమైన తెలంగాణ ఉద్యమములో ప్రత్యక్షంగా నాయకత్వం వహించి బతుకమ్మ, రాస్తారోకో, రిలే నిరాహారదీక్షలు, రోజులవారి వంతుల దీక్షలో మా కుటుంబం ప్రత్యక్షంగా ఒకరోజు కేటాయించడం, దీక్షలలో కూర్చోవడం జరిగింది. పండుగరోజు ఎవరూ దీక్షకు రాని రోజు మా కుటుంబం నలుగురం (ఇద్దరు పిల్లలు, మేము ఇద్దరం) కూర్చుండి దీక్షా శిబిరాన్ని ఖాళీ లేకుండా చూసేవాళ్లం. మా చిన్నబాబు సాయుధ పాటలు పాడుతూ ఉత్తేజపరిచేవాడు. “కొమరం భీం సాంస్కృతిక సమాఖ్య” జిల్లా అధ్యక్షునిగా కళాకారులలో ఉత్తేజం నింపేవాడు. అతని వెంబడి ఉండి తెలంగాణ పాటలతో, నాటికలతో ప్రచారం చేసేవాళ్ళము. ఇంత చేస్తే నాకు కడుపులో ఒక భయం. ఉద్యోగరీత్యా నాకు ఏమైనా సమస్య అయితదా ఏంది అని ఒక పక్క భయం. మరో పక్కన బాధ్యత. మొండి ధైర్యంతో కార్యక్రమాలు చేసేదానిని. నా ఉ ద్యోగం అప్రెంటీస్ కాలం అయినా నిర్ణయించుకున్న కార్యక్రమాలను తప్పకుండా చేసేదానిని.

తెలంగాణ తల్లి, రోడ్డుమీద బతుకమ్మ, వంటావార్పులు, రాస్తారోకోలు, రోడ్డుపై చకినాలు, పోలీసులతో ఘర్షణ పడడం మొదలైనవాటితో పాటుప్రజలను చైతన్యపరుచుటకు నా ఉపన్యాసాల ద్వారా జాగృతి పరిచినానని నేనుగా భావిస్తున్నాను. నాకు అవకాశం దొరికినప్పుడల్లా ఉపన్యాసాలలో “తెలంగాణ అమరుల త్యాగాలు, తెలంగాణ ఉద్యమాల అవశ్యకతతో పాటుగా ఈ ఉద్యమం విద్యార్థి విద్యావంతుల ఉద్యమం కాని రాజకీయ ఉ ద్యమం కాదు. రాజకీయ ఉద్యమం కావాలి. రాజకీయ నాయకులు రావాలని, ఈ ఉ ద్యమానికి ప్రాణాలర్పించిన అమరుల ఆశయాలకు తెలంగాణ రాజకీయ నాయకులు లోబడి ఉ ండాలని, రాజకీయ సంక్షోభం రానిదే అమరుల ఆశయాలు నెరవేరవని” వివరించేదానిని.

వాస్తవంగా తెలంగాణ ఉద్యమం ప్రజా ఉద్యమం కావాలని, ప్రజల చేతులలో ఉ ండాలని, నక్కజిత్తుల రాజకీయ నాయకులను నమ్మకూడదని ప్రజలు, విద్యార్థులే ఈ తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ తేవాలని, పేద, కార్మిక, కర్షకుల చేతిలో అధికారం ఉండాలని, రాజకీయ నాయకుల ద్వారా తెలంగాణ రాదని, సమైక్యవాదుల చేతులలో కీలుబొమ్మలుగా ఉండి మన నాయకులే తెలంగాణ ప్రజలను మోసపూరిత ప్రకటనలతో నమ్మించి మోసం చేస్తున్నారని వివరించేదానిని.

*నాయకత్వం*

నేను అణచివేత, దోపిడికి గురి అయిన కుటుంబంనుండి వచ్చినదానిని కాబట్టి ఉద్యమాలు అంటే నాకు ఇష్టం. నాకు ఉద్యమపార్టీలు, సంఘాల నుండి నాయకత్వం వహించే అవకాశం కల్గింది. మొదటగా గ్రామంలోని అడవిభూములు సాగుచేయడంలో మహిళలను జమచేసిన – మగవారిని ఎవరైన అరెస్టు చేసిన తిరుగబడడానికి "అవ్వల్ కమిటీ" ఏర్పడినది. ఈ అవ్వల్ కమిటీకి అధ్యక్షురాలుగా ఎన్నికయ్యాను. దీని ద్వారా అధికారులను ప్రతిఘటించేవాళ్ళం. మా ప్రతిఘటన భరించని ఆటవిశాఖవారు మాకు అడవి భూమి చూపించి కొంత చేయండి, మిగతా అటవిని రక్షించండని (వి.ఎస్.ఎస్) కమిటీలు చేసినారు. వి.ఎస్.ఎస్.లో కూడా అధ్యక్షురాలుగానే ఎన్నికయ్యాను. "వనసంరక్షణ సమితి" ఒక మోసం (వి.ఎస్.ఎస్.) అని తెలిసిన తరువాత మమ్మల్ని అడవి నుండి దూరం చేయడానికి వేసే ఎత్తులని గ్రహించి మా గ్రామంలోని ప్రజలందరం వ్యవసాయానికే ప్రాధాన్యత ఇచ్చి భూములు ఆక్రమించితిమి. కొంతమందిపై పోలీసుకేసులు కూడా బనాయించిరి. అయినా ఐక్యంగా అడవి భూములను సాధించితిమి. కాని నాకు సెంటు భూమి లేదు.

ఇదే క్రమంలో ఎం.పి.టి.సి. పోటీ చేసే అవకాశం వచ్చింది. పోటీచేసి 5 సం॥లు పూర్తిచేసితిని. బీడి కార్మిక సంఘంలో జిల్లా అధ్యక్షురాలిగా నిర్మల్ మహాసభలో నిర్ణయించి ప్రకటించడం జరిగినది. బీడి కార్మిక సమస్యల గురించి కార్మికులతో కలిసి నా శాయశక్తులా పనిచేసిన. కాని నాకు కార్యకర్తలు దొరకక ఆశించినంత చేయలేకపోయినాను. ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణంలో పెద్దఎత్తున పదిహేను వందల (1500) మందితో ర్యాలీ, బహిరంగసభ నిర్వహించాం. అప్పుడు చాలామంది అరెస్టులు అయ్యారు. ఎన్‌కౌంటర్స్‌లో రాయమల్లు, భీమన్న, కొమరన్నలు మరణించడం జరిగినది. వీరి మరణంతో మాకు సూచనలు ఇచ్చేవారు కరువైనారు. ఇంగ అప్పట్నుంచి చదువుపై దృష్టి సారించి బి.ఎ., బి.ఇడి., ఎం.ఏలు పూర్తిచేసిన. వెంటనే ఉద్యోగం (ఎస్.ఎ.) దొరికింది. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంలో చేరాను. చేరిన వెంటనే నా సహచరుని నాయకత్వాన నడుస్తున్న ఎపిటిఎఫ్ సంఘంలో క్రియాశీలక సభ్యురాలిగా చేరి మండల శాఖ బాధ్యతలు తీసుకొని పనిచేస్తున్నాను. ఇదేక్రమంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున్న సాగుతున్న సమయంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక బాధ్యతలు తీసుకొని ఎపిటిఎఫ్ బ్యానర్‌లో నిరాహారదీక్షలు, రాస్తారోకోలు, టిటిజెఏసితో కలిసి తెలంగాణ ఉద్యమ సంస్థల పిలుపుల మేరకు పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించాను. తెలంగాణవాదులందరినీ ఐక్యం చేయడంలో భాగంగా టియుఎఫ్ ఏర్పడినది.

విమలక్క నన్ను టియుఎఫ్‌లో భాగస్వామిగా చేస్తూ నాకు ఆదిలాబాద్ జిల్లా బాధ్యతలు అప్పజెప్పింది. టియుఎఫ్ నాకు ఇచ్చిన బాధ్యతలు నిర్వహిస్తూనే నాకు సమయం (సమాచారం) దొరికినపుడల్లా "హెచ్‌ఆర్‌ఎఫ్ (మానవహక్కుల వేదిక)" లో కూడా పనిచేస్తూ నిజనిర్ధారణ కమిటీలలో పాల్గొని హెచ్‌ఆర్‌ఎఫ్‌కు సంబంధించిన ప్రజాసమస్యలపై రిపోర్టు అధికారులకు తెలుపుతూ ప్రజల పక్షాన మాట్లాడటం చేస్తుంటాను. పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మూడు (3) మండలాలలో పర్యటన చేసి, ఆదివాసి గ్రామాల్లో నీరు, మరణాలు, ఆదివాసి స్త్రీల సమస్యలు,

మూఢనమ్మకాలు, ఆజాద్ ఎన్‌కౌంటర్, ఇదే విధంగా స్థానిక సమస్యలపై స్పందిస్తూ పనిచేస్తున్నాను.



# పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక పోరాటంలో – స్త్రీలు

యం.రత్నమాల
ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రజాఫ్రంట్

వనరుల తరలింపు ఆ ప్రాంతం భౌగోళిక పర్యావరణ విధ్వంసానికి, ప్రజలునిర్వాసితులు కావడానికి తద్వారా వలసలకు, ఫలితంగా నిర్వాసిత జన జీవనం అతలాకుతలం కావడానికి దారితీస్తుంది.

మన దేశం నుంచి ఖనిజ సంపద అటవీసంపద పెద్ద ఎత్తున సామ్రాజ్యవాద దేశాలకు తరలిస్తున్నారు. తెలంగాణను (హైదరాబాద్ రాష్ట్రాన్ని) సీమాంధ్రతో విలీనం చేసినప్పటి నుంచి విలువైన జలవనరుల తరలింపు (నాగార్జున సాగర్ ద్వారా కోస్తాంధ్రకు కృష్ణా జలాల తరలింపు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గోదావరి జల వనరులు) తెలంగాణ జల వనరుల దోపిడికి పరాకాష్ట మాత్రమే కాదు, తెలంగాణ జలవనరుల పరిస్థితి ప్రమాదకరంగా తయారయింది. మలిదశ తెలంగాణ ఉద్యమం గత పదేళ్ళుగా ఊపందుకున్న ఉద్యమ ఉధృతి వల్ల ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తప్పదు అని గ్రహించిన సీమాంధ్ర పాలకులు పెట్టుబడిదారులు బొగ్గు, డొలమైట్, ఇనుము, గ్రానైట్ మొదలైన ఖనిజాల తరలింపును ఉధృతం చేశారు. తెలంగాణ ఏర్పడేలోపే పోలరం పూర్తిచేసే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గత 30 సంవత్సరాల్లో తరలించుకు పోయినంత మొత్తం బొగ్గును ఈ మూడు సంవత్సరాల్లోనే తవ్వి తరలించారు. ఈ బొగ్గు తరలించి శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అనేక ధర్మల్ విద్యుత్‌శ్చక్తి ప్రాజెక్టులు నిర్మించారు. ఇంకా నిర్మిస్తున్నారు. నిజానికి ఈ విద్యుత్తు ఆ ప్రాంత ప్రజలు అవసరాలకోసం కూడా కాదు. విశాఖ నుంచి నెల్లూరు వరకు (ఒక్క నెల్లూరు తీరం రేవులోనే 35 చెరువులు) ఇదే విధంగా రేవులమీద రేవులు కట్టి తెలంగాణ నుంచి తరలించి అటవీ ప్రాంత ఖనిజ సంపదను అటవీ సంపదను, కరీంనగర్ గుట్టల్ని పగులగొట్టిన గ్రానైట్ బండలను విదేశాలకు ఎగుమతి చేడానికి ప్రధానంగా ఉపకరించే ఉపరితల జలరవాణాకు ధర్మల్ విద్యుత్ ప్లాంట్లు, సెజ్‌లు, ఓడరేవులకు అవసరమైన నీటి సరఫరాకు ఉద్దేశించినదే పోలవరం ప్రాజెక్టు. ఈ విషయం దాచిపెట్టి విశాఖ ప్రజలకు నీటి సరఫరా కోసం అంటున్నారు. పోలవరం పొడుగునా వ్యవసాయం అంటే అంత ప్రేమ ఉన్నమాట నిజమే అయితే మరి శ్రీకాకుళం నుంచి నెల్లూరు దాకా సుసంపన్నమైన

వ్యవసాయ భూములను, పంటపొలాలను, జీడిమామిడి, పనస తదితర తోటలను విధ్వంసం చేసే ప్రత్యేక ఆర్థిక మండళ్ళకు, వ్యాన్‌పిక్ నిర్మాణాలకు పంటభూములను ఎందుకు ధారాదత్తం చేసినట్లో చెప్పాలి. అభివృద్ధి పేరిట ప్రభుత్వ భూఆక్రమణల ఫలితంగా భౌగోళిక పర్యావరణ విధ్వంసంతో పాటు లక్షలాది కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నాయి. ప్రజల ఆర్థిక, సాంఘిక సంస్కృతిక జీవితం ప్రమాదకరంగా విధ్వంసమవుతున్నది.

పోలవరం ప్రోజెక్టు నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాలో 276 గ్రామాలు, తూర్పుగోదావరి జిల్లాలో 54 గ్రామాలు, పశ్చిమ గోదావరి జిల్లాలో 17 గ్రామాలు, ఒరిస్సా రాష్ట్రంలో 11 గ్రామాలు, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 14 గ్రామాలు మొత్తంగా 372 గ్రామాలు పోలవరం ప్రాజెక్టులో జలసమాధి కానున్నాయి. ఈ గ్రామాలు మునిగిపోవడం వల్ల 3వేలకు పైగా కుటుంబాలు అంటే దాదాపు లక్షన్నరకు పైగా ప్రజానీకం నిర్వాసితులు కానున్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలు అత్యధికం అదివాసీ (ఏజెన్సీ) ప్రాంతాలు. సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) నిర్వహించిన సర్వే ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల్లో అదివాసీలు 47 శాతం, 15 శాతం దళితులు, బిసిలు 25 శాతం అగ్రకులాలు 15% ఉంటారు.

ఈ లక్షన్నరమంది నిర్వాసితులలో దాదాపు అటూయిటుగా సగం మంది మహిళలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యతిరేక పోరాటంలో ముందు భాగాన నిలిచిపోరాడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి వచ్చి అరెస్టయి జైలుపాలైన వారిలో కొండమొదలు గ్రామాల గిరిజన స్త్రీలు కూడా ఉన్నారు.

గ్రామస్థాయి, మండలస్థాయిలో పోలవరం వ్యతిరేక ప్రజా కార్యక్రమాలు, నిజనిర్ధారణ పర్యటనల్లో భాగంగా ఇటు ఖమ్మం జిల్లా వేలేరుపాడు నుంచి (వేలేరుపాడు, కుకునూరు, బూర్గంపాడు, భద్రాచలం, కూనవరం, వర రామచంద్రాపురం, చింతూరు మండలాలు, మండలాల్లోని గ్రామాలు, ఉభయగోదావరి జిల్లాల్లో పోలవరం నుంచి కొండమొదలు గ్రామాల (గుట్టల మీది గ్రామాలు) దాకా వివిధ సందర్భాలలో పర్యటించినపుడు అక్కడి స్త్రీలంతా పోలవరం ప్రాజెక్టును ఎదుర్కుంటాము అని ధృడంగా చెప్పారు. 'చావనైనా చస్తాం కానీ మేము మా ఊరు విడిచి వెళ్ళేది లేదని' ఖరాకండిగా చెప్పారు.

ఖమ్మం జిల్లా వేలేరుపాటు మండలం కుకునూరు, బూర్గంపాడు భద్రాచలం మండలాల గ్రామాల్లో ఆదివాసీ స్త్రీలు మగవారికంటే కూడా రాజీ లేకుండా నిక్కచ్చిగా మాట్లాడారు.తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఉమ్మడి కామ్యూనిస్టు పార్టీ సాయుధ దళాల నాయకత్వంలో, ఆ తర్వాత నక్సల్బరి శ్రీకాకుళ ఉద్యమఆరంభ సంవత్సరాల్లో ఉభయగోదావరి జిల్లాలు, ఖమ్మం ఏజెన్సీ ప్రాంతాల్లో గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మాతలు చంద్ర పుల్లారెడ్డి, నీలం

రామచంద్రయ్య, పి. రామనర్సయ్యల నాయకత్వంలో విప్లవ ప్రజానీకం అడవులు పోడుగొట్టిసాగుచేసే క్రమంలో నిర్మించుకున్న గ్రామాలివి. వారి వారసులమని చెప్పుకునే ఒక మార్క్సిస్టు లెనినిస్ట్ పార్టీకి ఆ గ్రామాలపై పూర్తి పట్టు ఉంది. అయితే ఆ పార్టీ నాయకత్వం పోలవరం ప్రాజెక్టుకు కొన్ని సవరణలు సూచిస్తు మెరుగైన నష్టపరిహారిన్ని కోరుతూ ప్రాజెక్టు నిర్మాణం తమకు ఆమోదయోగ్యమేనంటూ వ్యాసాలు తమ అధికార పత్రిక ప్రజాపంథాలోను, ఇతర పత్రికల్లోను వ్యాసాలు వ్రాశారు.

ఐతే నేను వివిధ సందర్భాలలో ఆ గ్రామాలలో పర్యటించినపుడు వారి పార్టీ, ప్రజా సంఘాలకు చెందినవారైన ఆదివాసులు ముఖ్యంగా మహిళలు మాత్రం ప్రాజెక్టును ధృడంగా వ్యతిరేకిస్తు మాట్లాడారు. “50, 60 ఏళ్ళ క్రితం నుంచి పోడుకొట్టి సాగుచేసుకున్న భూములు, నిర్మించుకున్న గ్రామాలను వదిలి మేము వెళ్ళనే వెళ్ళం, చావైనా బ్రతుకైనా ఇక్కడే” అని తెగేసి చెప్పారు. దాదాపు పదిమంది దాకా మేం వెళ్ళాం. ఒక గ్రామంలో కొందరు మాట్లాడుతుంటే, మరికొందరు ఆడ, మగ, పక్కనే ఉన్న గోదావరికి వెళ్ళి చేపలు తెచ్చి వంట చేస్తున్నారు. సాధారణంగా ఆదివాసి సమాజంలో ఏ విషయం గురించి మాట్లాడేటప్పుడైనా అధికారులతో సహా ఎవరితోనైనా గ్రామీణ శ్రామిక కుటుంబాలలో కూడా ఆడ,మగ, అందరూ కలిసే మాట్లాడుతారు, ఆరోజు మాత్రం ఆడవాళ్ళంతా మేం మాట్లాడుతున్న ఇంట్లో కాక మరో ఇంట్లో గుమిగూడారు. మేమందరం పక్కింట్లోఉన్నాం. (వాళ్ళ మహిళా సంఘం సభల్లో, సమావేశాల్లో నేను అనేక సార్లు మాట్లాడినందువల్ల చాలామంది నన్ను గుర్తుపట్టి తమలో ఒకదానిగానే భావిస్తారు) “నువ్వొక్కసారి ఇక్కడికి రా! మాట్లాడుకుందాం” అని పిలిచారు. అక్కడున్న వాళ్ళంతా చాలా సేపు చాలా విషయాలు చెప్పారు. వారు మాట్లాడిన మాటలను ఇక్కడ తప్పనిసరిగా ఉదహరించడం అవసరం అనుకుంటున్నాను. ఆ స్త్రీల చైతన్యానికి ధృడ చిత్తానికి వారి మాటలు ఉదాహరణ. “అక్కా! మీకెరికేనా” ఇప్పుడు పార్టీ వాళ్లు ఇది వరకట్లా మనకేయీ లేరక్క, సర్కారుకెయ్యే ఉన్నరు” అన్నారు. దానికి నేను ఆశ్యర్యపోకపోయినా వాళ్ళ పార్టీ నాయకుల వ్యాసాలు నేను అప్పటికే చదివి ఉన్నాను గనుక పోలవరం బాధిత కుటుంబాల మహిళా చైతన్యాన్ని అభినందిచలేకుండా ఉండలేకపోతున్నాను. వాళ్ళు తమ సంభాషణ కొనసాగిస్తూ “ ప్రభుత్వం చెప్పినాసరే, కొందరు నాయకులు, వాళ్ళ తొత్తులు అటూ ఇటూ ఊగుతున్నారు. ఈ మొగోల్లకు ఏం తెలుస్తాది? తాతలు తండ్రులు ప్రాణ త్యాగం చేసి పోరాటాలు చేసి సాధించుకున్నది వదులుకోవడంలోని బాధ, అయినా భూముంటే ఒక ఏడు వరదలొచ్చినా మరో ఏడు పండుద్ది.“ఇత్తేస్తే ఇరగ పండే గోదావరి వరదమట్టి భూములు ఎక్కడ దొరుకుతాయి” అంటూ ప్రజా ఉద్యమాల y•sÁdŸÔáÇ చైతన్యాన్ని ప్రకటించారు.

సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, రాష్ట్ర నిర్వాసితుల సంఘం కార్యదర్శి ఆదివాసీ (కోయ) వెంకయ్య కూడా మాతో ఇదే అభిప్రాయం చెప్పారు. కేంద్ర రాష్ట్ర స్థాయిలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ప్రాజెక్టుకు ఎంతో కొంత అనుకూలంగా లేదా పూర్తి అనుకూలంగా ఉన్నారు. పార్టీలో ఏస్థాయిలో ఉన్నాసరే ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుతున్నాం అని చెప్పారు. తమ పార్టీతో సహా వామపక్ష పార్టీలు జిల్లా పార్టీల ఒత్తిడి తర్వాత మాత్రమే మాటవరసకైనా పోలవరం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు.

ఇంతకాలానికి ఎంతో కొంత అభివృద్ధి చెందాం, అనేక పోరాటాలు చేసి మండలస్థాయిలోనైనా విద్యాసంస్థలు, గ్రామాలకు రోడ్లు మొదలైన సౌకర్యాలు సాధించుకోగలిగాం.మమ్మల్ని ఇక్కడ నుంచి కదిలించడమంటే తల్లి నుంచి బిడ్డను విడదీయడమే. మేం ఆరునెలలు అడవి మీద ఆధారపడి బతుకుతాం. ఇదంతా అభివృద్ధికి అంటున్నారు. మమ్మల్ని ఇక్కడ నుంచి కదిలించకుండానే మా ఊర్లలో బడులు, ఆస్పత్రులు పెట్టి ఉద్యోగాలు ఇచ్చి అభివృద్ధి చేసుకోవచ్చుగదా! మానోళ్ళు కొట్టి కొబ్బరినీళ్ళసంటి గోదావరి తల్లి నీళ్ళను ఎక్కడికో తరలించుకుపోతామంటే మేం ఊరుకునేది లేదు. ప్రాణాలు ఒడ్డైనా అడ్డుకుంటామని ఏ గ్రామం వెళ్ళినా ముఖ్యంగా మహిళలు ఖరాఖండిగా చెప్పారు.

ప్రజలు ఇంత తీవ్రంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించడానికి గతంలో నాగార్జున సాగర్ శ్రీశైలం మొదలైన భారీ ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసిత కుటుంబాల ప్రజలు పడ్డ కష్టాలు, విధ్వంసకర అనుభవాలు వీరికి తెలుసు. నాగార్జునసాగర్, శ్రీశైలం ముంపు గ్రామాల నుంచి నిర్వాసితులైన ప్రజలు నల్లగొండ మహబూబ్‌నగర్ జిల్లాల్లో ప్రాజెక్టుల పునరావాస గ్రామాల నుంచి దత్తత పేరుతో పసిపిల్లల అమ్మకాలకు పాల్పడ్డారు. దత్తత అధికంగా జరిగిన గ్రామాలు కూడా ఈ పునరావాస గ్రామాలలో అధికంగా ఉన్నాయి అన్న విషయాన్ని కూడా గమనించాలి. భారీ ప్రాజెక్టుల నిర్మాణం వలన ప్రజలు పెద్ద ఎత్తున నిర్వాసితులై వలస పోతున్నారన్నది అందరూ అంగీకరించే విషయం. నిర్వాసితం, వలసలు ప్రజల ఆర్థిక సామాజిక సాంస్కృతిక జీవనాన్ని మఖ్యంగా స్త్రీల జీవితాలను అతలాకుతలం చేస్తున్న అనుభవాలు ఉన్నాయి. నిర్వాసితుల పునరావాస గ్రామాల నుంచి పసిపిల్లల అమ్మకాలు, రైతులు, శ్రమజీవుల ఆత్మహత్యలు మాత్రమే కాదు, ఆడపిల్లల అమ్మకాలు (వ్యభిచార గృహాలకు తరలింపు) కూడా అధికంగా ఉన్నదని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. భారీ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయి నల్ల గొండ జిల్లా దేవరకొండ, మిరియాలగూడ మండలాల్లోని పునర్నిర్వాస గ్రామ్లాల్లో (నాగార్జున సాగర్ ముంపు నిర్వాసిత ప్రజల గ్రామాలు) 6,7 బోర్లు వేసినా నీళ్ళు పడక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న రైతులు, వ్యవసాయం మీద ఆధారపడి బ్రతకలేని వ్యవసాయ

కూలీలు, చేతివృత్తులవాళ్లు, ఆ గ్రామంలోని ప్రజల కొనుగోళ్ళ శక్తిపై ఆధారపడి బ్రతికే చిన్న కిరాణా భారాన్ని కూడా పోషించలేక నానా కష్టాలు పడుతున్నరు. ఈ స్థితి పునరావాస గ్రామాల్లో సర్వత్రా కనిపిస్తుంది. నిజానికి నాగార్జున సాగర్, శ్రీశైలం వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రజలు అంత తీవ్రంగా వ్యతిరేకించలేదు. భారీ ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలన్న నెహ్రూ మాటలు నమ్మారు. ఆనాడు ఇచ్చిన అరకొర నష్ట పరిహారంతో ఆనాటి సామాజిక ఆర్థిక పరిస్థితి (భూములు ఇంత పిరంగా లేవు భూమిపై ఇంత ఒత్తిడి లేదు) తెలంగాణ రైతాంగ పోరాట పార్టీలు కూడా నెహ్రూకు సోషలిస్టుగా కితాబులిచ్చినందువల్ల మోసపోయిన ముంపు గ్రామాల ప్రజలు ప్రస్తుతం వ్యతిరేకిస్తున్నంతగా నాగార్జున సాగర్ నిర్మాణాన్ని వ్యతిరేకించలేదు. సరికదా, సంకటి ముద్దల కూలికి తాము కోల్పోయిన భూములలోనే నిర్మాణమవుతున్న సాగర్ డ్యాముకు రాళ్ళెత్తిన కూలీలయ్యారు.

గత అనుభవాల దృష్ట్యా మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ “వనరుల తరలింపుకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మంచుకుందాం” అన్న నినాదాల స్ఫూర్తి పోలవరం ప్రాజెక్టును, ఉపరితల బొగ్గు గనులను, గ్రానైటు బండలు తరలించడాన్ని ప్రజలు పెద్దఎత్తున వ్యతిరేకించడానికి, నిర్వాసిత సమస్యకు వ్యతిరేకంగా పోరాడ్డానికి కారణం. గ్రామాలకు గామాలు నిర్వాసితం అయ్యేచోట ప్రతిఘటన అనివార్యమైన అవసరం. అదిమ సమాజ స్త్రీ వ్యవసాయానికి అంకురార్పణం చేసి వేట, ఆహార సేకరణ అనే సంచార స్థితిలోనుంచి నివాసానికి, అవాస (గృహ) నిర్మాణానికి ఆధారమయ్యింది. నిర్వాసిత కుటుంబాలు ఒక గ్రామం నుంచి వివిధ ప్రాంతాలకు విసిరేసినట్టు ఎవరికి వీలున్న చోటికి వారు వలస వెళ్ళడం వలన ప్రజలు ముఖ్యంగా స్రీలు తమ సంబంధ బాంధవ్యాలను కోల్పోతారు. పెళ్ళిల్లు, పేరంటాలు, పురుళ్ళు,రోగాలు, రొస్టుల సమయంలో గ్రామంలోని స్త్రీలు ఒకరికొకరు అవసరాలకు అండదండగా ఉంటారు. కొత్త ప్రాంతాలకు వెళ్ళినపుడు అటువంటి ఆసరా దొరకదు, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలు, ఏజెన్సీ గ్రామాలు ఆదివాసుల సమిష్టిజీవన సంస్కృతిని ఇతర ప్రాంతాలకు వెళ్ళడం వలన కోల్పోతారు. కుంటుంబ పెద్ద అయినప్పటికీ, పితృస్వామిక వ్యవస్థలో సహజంగానే కుటుంబ పెద్ద అయిన పురుషుడి అధీనంలో ఉంటుంది. ఆకస్మికంగా పెద్దమొత్తం డబ్బు చేతికందడం వల్ల స్థిరాస్థి కంటే చరాస్థి నిలిచే అవకాశాలు అరుదు. చేతిలో డబ్బు మగవారిని ఆర్థిక అరాచకత్వానికి ,జల్సాలకు మలిపి కుటుంబానికి దూరం చేసిన ఘటనలు ఉన్నాయి. ఇంకొందరు బికారులై తమ భూముల్లోనే (కోస్తాంధ్ర కమ్మవాళ్ళు కొన్న భూములు) వ్యవసాయ కూలీలుగా పని చేస్తున్న ఎందరినో 1978లో ఐక్యరాజ్య సమితి జరిపిన సర్వే కార్యక్రమం తాత్కాలిక సర్వే ఉద్యోగిగా పనిచేసిన సందర్భంలో నేను స్వయంగా చూసినాను. వారితో మాట్లాడినాను. ఇక పోలవరం

ప్రాజెక్టు చివరి ముంపు గ్రామాలు, కొండమొదలు గ్రామాలు, (పాపికొండలు) కొండమొదలు ప్రాంతంలో 13 గ్రామాలు శ్రీకాకుళ ఉద్యమ ప్రభావిత ఆదివాసి గ్రామాలు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ గ్రామాలు విప్లవ పార్టీ నాయకత్వంలోని (అప్పుడు యు.సి.సి.ఆర్.ఐ.ఎం.ఎల్., ఇప్పుడు సి.పి.ఐ.ఎం.ఎల్.) గ్రామాలు. ఇప్పుడవి 35 దాకా ఉన్న ఏజెన్సీ గ్రామాలు ఖమ్మం జిల్లాదాకా విస్తరించి ఉన్నాయి. ఈ గ్రామాల్లో ఇప్పటికి సమిష్టి వ్యవసాయంతో సహా సమిష్టిజీవన విధానం ఆదివాసీ సామూహిక జీవనం విధానం కొనసాగుతున్నది. ఖమ్మం జిల్లా నుంచి ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న దేవీపట్నం కొండమొదలు గ్రామాలదాకా పోలవరం ముంపు గ్రామాలన్నీ ఆనాటి విప్లవోద్యమ ప్రభావిత గ్రామాలు, ఉద్యమంతో పెనవేసుకున్న గ్రామాలు, పోలవరం శంకుస్థాపనను అడ్డుకున్న గ్రామాలు. పోలవరం శంకుస్థాపనను అడ్డుకున్న ప్రజల్లో స్త్రీలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అరెస్టయి జైళ్ళపాలైనారు. ప్రజలు ఇప్పుడు ప్రమాదకరస్థాయిలో దేశ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న నిర్వాసిత సమస్యను విజయవంతంగా తిప్పికొట్టగలుగుతున్నారు. మొత్తంగా అన్ని రకాల ఆర్థిక రాజకీయ సామాజిక దోపిడీని అంతం చేసి సమసమాజ నిర్మాణ లక్ష్యంతో విప్లవ ప్రజా పోరాటాలు సాగుతున్న పోరాట ప్రాంతాలైన జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాలలో జలవనరుల తరలింపును సెజ్‌ల పేరుతో బహుళ జాతి కంపెనీలను అడ్డుకోగలుగుతున్నారు. సంపూర్ణ విప్లవోద్యంమేతర ప్రాంతాల్లో ఆయా ప్రజా సంఘాల ప్రచార పోరాట పటిమ, ప్రజా సంఘాల శక్తి సామర్థ్యాలు, పాలకుల చిత్తశద్దిని బట్టి పాక్షికంగా అడ్డుకోగలుగుతున్నారు.

# తెలంగాణ ఉద్యమంలో నా పాత్ర

**బి. జలజ**

ప్రధాన కార్యదర్శి, అమ్మ-సాంస్కృతిక కళాసంస్థ

నా పేరు బక్కన్నగారి జలజ. మా నాన్న పేరు బి. హన్మారెడ్డి, నా తల్లి సుశీల, మాది నార్సింగి గ్రామం, మండలం చేగుంట, జిల్లా మెదక్, రాష్ట్రం తెలంగాణ. నా మెదక్ జిల్లాలో మంజీర, మానేరు ప్రవహిస్తున్నాయి. అయినా ఇక్కడి ప్రజలకు తాగు, సాగునీరు ఇవ్వకుండా హైదరాబాద్‌కు నీళ్ళు తరలించారు. మంజీర, సింగూరు నిర్మాణానికి 3 వందల గ్రామాలు నివాసం కోల్పోయినాం. మంజీర డ్యాంలో దాదాపు 178 కిలోమీటర్లు పారుతుంది. ఆ డ్యాం పరివాహక ప్రాంతంలో సాగునీరు ఇవ్వకుండా హైదరాబాద్‌కు తాగునీళ్ళ కోసం తరలించారు. సింగూరు డ్యాంలో దాదాపు 30 టిఎంసి కెపాసిటి, 50 వేల ఎకరాలు పారేటి గ్రామాలు ఘనపురం, కొల్చారం, సంగారెడ్డి, పుల్‌కల్, అందోల్, అల్లాదుర్గం, రేగోడు, పాపన్నపేట, శంకరంపేట మండలాలలో ఎలాంటి నీటికొరత ఉండేది కాదు. కానీ హైదరాబాదుకు నీళ్ళు సరిపోతలేవని సింగూరు నీళ్ళు కూడా తరలించిండ్రు. ప్రకృతి సిద్దంగా మా నీటిని మాకు ఇవ్వకుండా అన్యాయం చేసిండ్రు.

దాదాపు 6 వేల పరిశ్రమలు, పెద్ద పరిశ్రమలు ఏర్పడ్డాయి. చిన్నపరిశ్రమలు మూతపడ్డాయి. మిగతా ఉన్నదాంట్లో దాదాపు 20% ఉద్యోగులు లేబరుగా మా ప్రాంతం వాళు ్ళ ఉన్నారు. మిగతా 80% మంది ఆంధ్రా, రాయలసీమ వాళ్ళు ఆఫీసర్ల స్థాయిలో ఉన్నారు. ఉన్న లేబరుకు ఉద్యోగులలో అపనమ్మకం పెరిగింది. నిరుద్యోగ్యం ప్రబలింది. పరిశ్రమల కోసం భూములు అన్యాక్రాంతం అయినాయి. జిన్నారం, పటాన్‌చెఱు, తూప్రాన్, ములుగు, సంగారెడ్డి, సదాశివపేట పంటభూములు తక్కువ రేటుతో మోసకారితనంతో అక్రమించారు. ఇది అధికారికంగా జరిగిన మోసం. ఫ్యాక్టరీలతో మెదక్ భూములు విషరసాయనాలతో పంటలు పండకుండా అయినాయి.

విద్యార్థి (ఓ.యూ, కె.యూ) ప్రజా ఉద్యమాల ఫలితంగా 9-12-2009లో కేంద్ర హోంమంత్రి అర్థరాత్రి 12 గం॥లకు తెలంగాణ ఇస్తామని ప్రకటన చేసిండు. వెంటనే ప్రకటన వెనక్కి తీసుకుండ్రు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ మోసానికి నిరాశతో తెలంగాణ రాదేమోనని 2009 నుండి దాదాపు మా మెదక్ జిల్లాలో 58 మంది తెలంగాణ కోసం ఆత్మహత్యలు చేసుకున్నారు.

మా మెదక్ జిల్లాకు జరిగిన నీళ్ళ దోపిడితో మెతకు లేని జిల్లాగ రైతులు ఆత్మహత్యలు చేసుకుండ్రు. వనరులు ఉన్నా తాగు, సాగునీళ్ళకు చాలా కష్టాలు ఎల్లదీసింది మా జిల్లా.

నా మెదకు జిల్లా దగా పడ్డది. నా కుటుంబం దగాబడ్డది. నా జీవితం దగా పడ్డది. నా ప్రాంతం దగా పడ్డది. నా దృష్టిలో కుటుంబం కన్నా, నా జీవితం కన్నా, నా జిల్లా కన్నా నా

జన్మభూమి తెలంగాణకు జరిగిన మోసం పెద్దదిగా భావించాను. పెయ్యన్ని దెబ్బలై (చేయని నేరానికి) రోజూ ఆ నొప్పులతో బాధ ఎల్లదీస్తున్న, 17 సంవత్సరాలు ప్రజా ఉద్యమాలలో మోసపోతూ చావలేక, బతుకలేక అందరూ ఉన్నా అనాధగా బతుకీడుస్తున్న నా జీవితానికి తెలంగాణ ఉద్యమం, అమరుల త్యాగాలు బతకాలని, పోరాడాలని ఒక స్ఫూర్తిని ఇచ్చాయి.

2009 విద్యార్థుల చైతన్యం నిప్పురవ్వలై, జ్వలిస్తున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తోడైంది. ఉస్మానియాలో విద్యార్థుల పోరాటం మిన్నంటింది. ఓ.యూ. విద్యార్థులు ఉద్యమాలు మొదలుచేసి, ధర్నాలు, దీక్షలు చేస్తూ పోరాటం మొదలుపెట్టిననుండి, నా జీవితంలో జరిగిన అన్యాయానికి పోరాడలేక పోయినా, నా తెలంగాణ కోసం పోరాడాలనే ఆశ నాకు కలిగింది. పాటలు పాడుతూ, రాస్తూ, మాట్లాడుతూ, ఉపన్యాసాలు వింటూ ఓయూలోనే ఉండేదాన్ని. అన్ని జిల్లాలు, గల్లీలు తిరిగి ఢిల్లీదాక పోయిన. నా తెలంగాణ లొల్లి పెట్టిన. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ సంస్కృతిని ఆటను, పాటను, కొత్తతరానికి అందించాలని 25-5-2010లో ఉచితంగా కళాదరణ లేని పేదపిల్లలకు శిక్షణా తరగతులు పెట్టాను. ఆంధ్రా, రాయలసీమ పాలకుల పాలనతో వాళ్ల సంస్కృతి మనపై రుద్ది మన ఆట, పాటను, సంస్కృతిని అణిచివేసింద్రు. మన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింద్రు, వాటిని రక్షించుకోవాలని నా ఆశయం. తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర కలిపి మా టీవి 'రేలారెరేలా' జానపద పాటల పోటీ నిర్వహించింది. ఈ పోటీలకు నా శిష్యురాలు కె. నీలాంబరి, (జాకోర గ్రామం, వర్ని మండలం, నిజామాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థిని) 11 సంవత్సరాల వయసులోనే పోటీలకు ఎన్నిక అయింది.

తెలంగాణ, ఆంధ్రా, రాయలసీమ కలిపి 3 టీంలు చేసింద్రు. నీలాంబరి టీం లీడర్‌గా రాయలసీమకు చెందిన కావ్య అనే అమ్మాయి ఎన్నికయింది. ఆమె టీంలో ఉన్న నీలాంబరి తెలంగాణ అమ్మాయి కావడం వల్ల మంచి గొంతు ఉన్నా చిన్నచూపుతో ఒక్క పాటకూడా నేర్పేది కాదు. నేను వాల్లను ఓడగొట్టి తెలంగాణ జానపదాన్ని ఎలాగైనా ప్రపంచానికి చాటాలని చాలెంజ్‌గా తీసుకున్నా. శ్రమజీవుల చమట చుక్కలనుండి వచ్చే, పల్లెటూరిలో కైగట్టి పాడే, అర్థవంతమైన జీవితాన్ని నేర్పే పాటలను 250 సేకరించి ప్రతి పాట నీలాంబరికి దగ్గరుండి అర్థం చెప్పి నేర్పించేదాన్ని. నీలాంబరికి జడ్జీలుగా ఉన్న అశోక్ తేజన్న జానపద కోయిల అని పిలిసేవాడు. ప్రతిపాటని తాళం పోకుండా శ్రావ్యంగా, స్పష్టంగా పాడి టీం లీడర్ కావ్య ఆశ్చర్యపడేలా ఎక్కువ మార్కులు సాధించేది. చివరికి నీలాంబరి పాటలతోనే టీం గెలిచింది. ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటి బహుమతి పొందింది. ఈ గెలుపు వెనుక నా 8 నెలల కృషి వుంది. నా తెలంగాణ జానపదం గెలవద్దని నీలాంబరిని ఎన్ని ఇబ్బందులు పెట్టినా న్యాయం గెలిసింది. నా తెలంగాణ పల్లె శ్రమజీవుల నుండి జాలువారే తీయని జానపదాన్ని, పాటలను ప్రపంచానికి చాటి, కొత్తతరానికి అందించాననే ఆనందం కలిగింది. నీలాంబరికి 35 వేల బహుమానాన్ని అందజేశారు. ఖర్చులన్నీ నేను భరించి బహుమానం వాళ్లకే ఇచ్చాను.

పేద ఆడపిల్లలను, కళా ఆదరణ కరువైన వాల్లను, తండ్రిని, తల్లిని కోల్పోయినవారిని అందరిని ఒకచోట చేర్చి "అమ్మ" సాంస్కృతిక కళాసంస్థ అని పేరుపెట్టి నా సేవలు ఉచితంగా అందించాను. కొందరు ఆడపిల్లలకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాను. తెలంగాణ తల్లి సంకెళ్ళను తెంచడానికి తెలంగాణ ఆట, పాటలను వాళ్లకు నేర్పిస్తూ, ప్రజల కళలు ప్రజలకే అంకితం చేయాలని వాల్లకు మంచి శిక్షణను ఇచ్చాను. తెలంగాణ ఉద్యమానికే వాళ్ల పాటను అంకితం చేసాను. ఓట్లకోసం, సీట్లకోసం, జెండాల కోసం, పార్టీల కోసం పాటను పాడలేదు. ఈ ఉద్యమంలో కళాకారిణిగా కాకుండా ఒక సైనికురాలిగా పనిచేసిన. ప్రజలు ఆదరించి నన్ను సాదుకున్నరు. వాళ్లకు నేను రుణపడిఉంటాను.

నా దినచర్యలో రోజు తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఓయూకి రావడం, వీరుల త్యాగాలు, పెద్దల ఉపన్యాసాలు తెలంగాణకు జరిగిన మోసం తెలుసుకోవడం, విద్యార్థులు ఇచ్చే కార్యక్రమాలను చేయడం చేసాను. ఛలో అసెంబ్లీకి 10-12-2009లో విద్యార్థులు పిలుపునిస్తే లేడిస్ హాస్టల్లో విద్యార్థులను పోలీసులు బంధిస్తే కొందరు విద్యార్థినులకు నా ఇంట్లో ఆశ్రయం ఇచ్చాను. పోలీసులు విద్యార్థులపై లాఠీఛార్జీ చేసి కాలు, చేయి విరగకొడితే వాల్లకు సేవలు చేసి మందులకు పైసలు లేకుంటే నేను పాట పాడి డబ్బులు అడిగి వాల్ల వైద్యానికి, ఖర్చులకు ఇచ్చాను.

కాని నేను ఉస్మానియాలో మరువలేని సంఘటన జనవరి 20వ తేదీ, 2010. ఆ రోజు మెదక్ జిల్లాలో తెలంగాణ మీటింగుకు పోయిన. ఓయూలో వేణుగోపాల్‌రెడ్డి అనే విద్యార్థి తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్నారు. నేను ఓయూకి వచ్చేసరికి రాత్రి 9 గం॥లు. రోజూ ఉస్మానియాలో అడుగు పెట్టగానే ఆకాశన్నంటే నినాదాలు వినిపిస్తాయి. ఆట, పాటలతో మారుమోగేది. ఉపన్యాసాలతో ఉద్రూతలూగేది. ఉస్మానియా ఉద్యమ జాతరగా ఉండేది. రాత్రి, పగలు తేడాలేకుండా ఉండేది. కాని ఆ రోజు ఓయూ ఆర్ట్స్ కాలేజి ముందు అడుగుపెట్టగానే నిశ్శబ్దంగా చీకటి వీరున్ని తలుసుకొని రోదిస్తున్నది. విద్యార్థుల గుండెలు చెరువైతున్నాయి. చెట్టుచేమలు నివ్వెరపోయినవి. గాలి భారంగా వీస్తున్నది. వేణుగోపాల్ రెడ్డి మృతదేహం వద్దకు చేరుకుని కన్నీరు మున్నీరైన. తన కుటుంబం కోసం, తనకోసం చేసిన త్యాగం కాదు, విశాలమైన తెలంగాణ తల్లి సంకెళ్ళు తెంచడానికి చేసిన త్యాగం. చాలా గొప్పవాడు. ఆ వీరుని ఏమని తలవాలని నివాళ్ళుర్పించి "వీరులారా వందనం" "జోహారులు" అంటూ వారిని స్మరిస్తూ రాత్రంతా పాటలు పాడాను. అక్కడ కొద్దిమంది విద్యార్థులే ఉన్నారు. అదేరోజు మధ్యాన్నం ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు వచ్చి శవంపై ప్రమాణం చేసి మీ ఆశయం కోసం పదవులు కూడా త్యాగం చేస్తాము అన్నవాళ్లు ఎవరూ అప్పుడు లేరు. రాత్రి 2 గం॥లకు వేణుగోపాల్ శవాన్ని ఎత్తుకపోవడానికి పోలీసులు వస్తే విద్యార్థులతో కలిసి ప్రతిఘటించి రక్షించుకున్నాం. ఉదయం శవయాత్ర జరుగకూడదనే కుట్రతో వచ్చిన వారి ఎత్తుగడలను చిత్తుచేసినం. చలి వణికిస్తున్నది. అక్కడక్కడ మంటలు వేసింద్రు. అమ్మాయిలు సైతం ఐలమ్మలయినారు. శవం చుట్టూ ద్విచక్రవాహనాలు పెట్టి రక్షించుకున్నాం.

తేది 21-1-2010 ఉదయం 9 గం॥లకు వేణుగోపాల్ శవయాత్ర మొదలయింది. శవయాత్ర ముందు నడుస్తున్నాను. 'వేణుగోపాల్‌కు జోహార్లు' అంటూ వారి ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేస్తూ నడుస్తున్నాం. మా చుట్టూ వేలమంది పోలీసులు, శవయాత్ర లేడీస్ హాస్టల్ ముందుకు రాకముందే పోలీసులు లాఠీచార్జీ చేసి, రబ్బరు బులెట్లుతో ఫైరింగ్ మొదలుపెట్టారు. విద్యార్థులను బెదరగొట్టిండ్రు. వేణుగోపాల్‌ను లేడిస్ హాస్టల్‌కు ఎడమవైపు ఉన్న రోడ్డుగుండా మల్లించి వేగంగా వాహనం తీసుకపోతుండ్రు. లాఠీచార్జీ, రబ్బరు బులెట్లు కురిపిస్తున్నారు. నేను వాహనం వెనుక పరిగెత్తాను. రాపిడాక్షన్ ఫోర్సు "మేడమ్ బాగో బాగో" అంటున్నారు. నాకు దూరంగా వాహనం ఎల్లిపోయింది. నేను చెట్లల్ల తల దాచుకొని చూస్తున్నాను. నేను, కొందరు విద్యార్థులు కలిసి క్వాటర్స్ దగ్గరకు చేరుకున్నాము. క్వాటర్లలో నివసించే వాళ్ళు భయంతో తలుపులు మూసుకున్నారు. ఎక్కడ మనుషులు కనబడితే అక్కడ ఫైరింగ్ చేస్తున్నారు. మమ్మల్ని చూసి ఫైర్ చేసారు. వెంటనే క్వాటర్ ముందు ఉన్న నీళ్ళు తొట్టిదగ్గర ఒంగితే బులెట్ పక్కకు పోయింది. అక్కడ నుండి మెల్లగా తప్పించుకొని ఆర్ట్స్ కాలేజ్ బస్టాండ్ దగ్గర చేరుకున్నాం. అక్కడ కొందరు రాజకీయ నాయకులు మీడియాతో మాట్లాడుతున్నారు. ఓయూ మొత్తం పోలీసు నిర్బంధంలో ఉంది. హాస్టళ్ళలోకి వెళ్ళి ఒక్కొక్కరిని బయటకి గుంజి, కొందరిని తలుపులు వేసి కొడుతున్నారు. అరుపులు, కేకలు వినిపిస్తున్నాయి. లేళ్ళమీద పులుల మంద పడ్డట్టు వుంది. విద్యార్థులు పడే ఇబ్బందులు చూస్తూంటే అవేశం వస్తున్నది. ఎలాగైనా వాళ్లను రక్షించాలని "పోలీస్ గో బ్యాక్" అంటూ నినాదాలు చేసాను. ముందుకు కదిలాను. ఐదుగురు విద్యార్థులు నాతో కలిసి వచ్చారు. పోలీసులు టెంట్ కాలపెడుతుండ్రు, నేను పోలీస్ అధికారులతో వాగ్వివాదానికి దిగాను. "మా విద్యార్థి శవాన్ని ఎత్తుకపోతిరి. పోరగాండ్లను కొట్టి సంపవట్టిరి. మీరు ఇక్కడ ఎందుకు ఉన్నరు? వెంటనే ఇక్కడనుంచి పోండ్రి" అని పోలీస్ గోబ్యాక్ అని గట్టిగా అరుస్తూ వాళ్లను వెంబడించాను. కొద్దికొద్దిగా అందరు కలిసి వస్తున్నారు. విద్యార్థులు ఆవేశంతో పోలీస్‌చర్యలను ఎండగట్టారు.

పోలీస్‌ల చర్యలకు చెల్లాచెదరైన అందరిని, భయంతో దూరంగా నిలబడి చూసేవారిని 'వీ వాంట్ తెలంగాణ' అంటూ అరుస్తూ అందరిని దగ్గరికి పిలిచాను. ఫైరింగ్ నడుస్తున్నది. చేతులు జోడించి 'గోబ్యాక్ పోలీస్' అని వాళ్లకు ఎదురుగా వెళ్ళాను. మెల్లెమెల్లగా పోలీసులను ఆర్ట్స్ కాలేజీ బస్టాండు ముందునుండి పోలీస్ స్టేషన్ దగ్గరకు పంపించాము. కొందరు విద్యార్థులు వచ్చి "అక్కా లేడీస్ హాస్టల్ దగ్గర్లో 20 మంది విద్యార్థులపై వందలమంది పోలీసులు లాఠీచార్జి చేస్తున్నారు" అని చెప్పగానే అటువైపు నినాదాలు చేస్తూ అందరురండి అని పిలిస్తే 50 మంది అయ్యారు. అక్కడ 20 మంది విద్యార్థులు (చేతుల్లో కట్టెలు) ఉన్నారు. వందలమంది పోలీసులు ఒకవైపు ఉన్నారు. యుద్ధ వాతావరణం ఉంది. పోలీసుల విచక్షణా రహిత చర్యలకు విద్యార్థులు ఆత్మరక్షణకై కట్టెలు, రాళ్ళు పట్టుకొని పోలీసుల ఫైరింగ్ నుంచి తప్పించుకోవాలని గట్టిగా కేకలు పెడుతున్నారు. మేము అందరం విద్యార్థుల దగ్గరకుపోయి "తమ్ముళ్ళూ మీరు దయచేసి

కట్టెలు, రాళ్ళు పడేయండి. మేమంతా మీ కోసం వచ్చాం. మేం ముందు ఉంటాము. మనం అవేశపడితే ఈ ఫైరింగులో మీరే నష్టపోతారు. మీకుదండం పెడతాను. ఆర్ట్స్ కాలేజి ముందు పోలీసులను వెనక్కు పంపించాము. శాంతియుతంగా గోబ్యాక్ చెప్పి వెళ్ళకొడదాము" అన్న. కొందరు విద్యార్థులు గాయాలతో బాధపడుతూ "అక్కా మేం ఏం నేరం చేసినం, పోలీసుల దుర్మార్గం ఎందుకు, మేం సచ్చినా సరే అక్కా" అని ఆవేశంతో మాట్లాడుతున్నారు. మరికొందరు ఏడుస్తూ గాయాలై పడి ఉన్నారు. మరికొందరు "వేణుగోపాల్ శవం పాయే, ఇంకేముంది ఎందుకు ఉన్నారు. మేము విధ్వంసాలు చేయడం లేదు కదా" అని ఆవేశపడుతున్నారు. వాళ్ళకు నచ్చచెప్పి 200 మందితో రోడ్డుపై కూర్చోని పోలీస్ గోబ్యాక్ అని నినదించాము. పాటలు పాడుతూ నినాదాలు చేసాం. పోలీస్ అధికారులతో గొడవకు దిగాము. చాలా ఆవేశంగా నినాదాలు చేసాము.

అప్పుడే ఓయూ గేట్లను పోలీసు నిర్బంధాన్ని ఛేదించుకొని అడ్వకేట్ జెఏసి వాళ్లు ద్విచక్రవాహనాలతో మా దగ్గరకు వచ్చారు. నేను "ముందు అందరం పోలీసుల దాడులనుండి విద్యార్థులను రక్షించుదా"మని వారిని కోరాను. అడ్వకేట్స్ అందరూ నా విన్నపాన్ని అంగీకరించారు. ఒకవైపు పోలీసులు, మరోవైపు విద్యార్థులు, అడ్వకేట్స్ ప్రజలు మధ్యలో నేను, నా కాల్లు తొక్కిసలాటలో నలిగిపోతున్నాయి. గాయలవుతున్నాయి. సంఖ్య పెరిగింది. ఆవేశం పెరిగింది. గట్టిగా "పోలీస్ గో బ్యాక్" అని నినాదాలు చేస్తున్నాము. వీళ్ళ ఆవేశానికి పోలీసులు లాఠీచార్జి చేస్తారో ఏమోనని భయానికి అందరిని చేతులతో చైన్‌లాగ గట్టిగా కట్టించి కంట్రోల్ చేస్తున్నాం. విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఆవేశం కట్టలు తెగుతున్నది. పోలీసులు దుర్మార్గాన్ని ఎండగడుతున్నారు. చావో రేవో తేల్చుకుందామని పరుగులు తీస్తున్నారు. పోలీసులు చాలా నిదానంగా వెనక్కి వెళుతున్నారు. ఎండలో ఉదయం 8 గం॥ల నుండి అరిసి అరిసి నోరు ఎండుకపోయింది. గొంతులో మాట వస్తలేదు. దాహం కూడా తెలువడం లేదు. సాయంత్రం 4 గంటలవరకు పోలీస్ స్టేషన్ దగ్గరకు పోలీసులను పంపించాము. అడ్వకేట్స్, నేను, విద్యార్థులు కలిసి పోలీస్ అధికారులతో మాట్లాడి ఓయూలోకి పోలీసులను రాన్విద్దని పోరాడాము. అడ్వకేట్స్ 'మీరు వెళ్ళి కార్యక్రమాలు చేసుకొండి. మేము కావలుంటాం' అన్నారు. అప్పుడు అందరం కలిసి వేయిమందిమి అయ్యాము. ఆర్ట్స్ కాలేజీ వేదిక దగ్గరకు వస్తున్నాము. కొందరు రాజకీయ నాయకులు ఊసరవెల్లిలా వస్తున్నారు. వాళ్ల రాజకీయ లబ్ధికోసం విద్యార్థులను పావులుగా వాడుకుందామని చూస్తున్నారు. కొందరు ప్రజాసంఘాలవాళ్లు ఓయూలోకి వచ్చారు. అప్పుడు విద్యార్థులకు నేను చెప్పాను "ఆపదలో ఆదుకోని వీల్లు ఎవరు కాంపస్‌కు రావద్దని చెప్పండి" అన్నాను. అందరు విద్యార్థులు కలిసి వాళ్ళని నిలదీసారు. మమ్మల్ని రక్షించలేని మీరు, మీ ఉపన్యాసాలు మాకవసరం లేదు. అందరు వెళ్ళిపొండని నినదించారు. అందరిని వెనక్కి పంపించారు. కొందరు వాళ్ల అనుచరులతో నాపై దాడికి దిగారు. నాకు విద్యార్థులు తోడుగా నిలిచి "అక్క రాత్రి నుండి మా వెంటే ఉంది. జలజక్కకు ఏం జరిగినా మేం సహించం" అని

వాదించారు. వాళ్లు తోక ముడుచుకున్నారు. సాయంత్రం 5 గం॥లకు ఇంటికి వెళ్ళాను. రాత్రంతా నిద్రకాసి ఉదయం 8 గం॥ల నుండి సాయంత్రం వరకు దెబ్బలు తింటూ, పాడుతూ, నినదిస్తూ ఆ ఆవేశం ఎలా వచ్చిందో నాకు తెలియదు. ఇంటికి రాగానే నీరసంతో కుప్పకూలాను. వేణుగోపాల్ ఆశయం నన్ను నడిపించింది. ఓయూ ఉద్యమం నాకు ధైర్యాన్నిచ్చింది. విద్యార్థులను రక్షించాననే తృప్తి నాకు మిగిలింది.

పోలీస్ గోబ్యాక్ అన్నందుకు నాపై పోలీసులు అటెమ్ట్ టు మర్డర్ కేసు (పోలీస్‌లపై హత్యాయత్నం కేసు) పెట్టినారు. నేను అసలు భయపడలేదు. ఉద్యమంలో చావడానికైనా, సిద్ధమయ్యాను. ఉస్మానియా పోరు నా జీవితంలో మార్చిపోలేనిది. నాకు జీవిత లక్ష్యాన్ని చూపించిన విప్లవ కెరటం ఈ నేల ఓయూ గడ్డ. అందుకే

జెండాలు పక్కకు పెట్టించి
తెలంగాణానే ఎజెండాగా మార్చి
ఉబికి వచ్చిన ఉస్మానియా ఉద్యమం
అగ్నిపర్వతంలా పేలింది,
కబార్ధార్ తెలంగాణ వ్యతిరేకులారా
దొంగ రాజకీయ నాయకుల్లారా
ఈ ఉద్యమ లావాలో కొట్టుకుపోతరు
మా తెలంగాణ జెండా మేం ఎగురేసుకుంటాము
మా అమరవీరుల త్యాగాలు తలుస్తాము
వారి ఆశయ సాధనలో అడుగులు వేస్తాం

తెగువతో పోరాడుతాం తెలంగాణ సాధిస్తాం అంటూ తెలంగాణ మహిళా జెఏసిగా ఏర్పడి జైలులో ఉన్న విద్యార్థులను నేను, కే. విమల, శోభ, ఉమాదేవి, సులోచన, విజయ పరామర్శించినాము. గన్‌పార్కు దగ్గర అమరులకు క్యాండిల్ లైట్ వెలిగించి నివాళులు అర్పించి, పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టలని డిమాండ్ చేసాము.

21-12-2009 రోజు లగడపాటి దొంగదీక్ష చేసి హైదరాబాదులోని దవాఖానకి చికిత్స కోసం వస్తే నిరసన తెలిపాము. గోబ్యాక్ లగడపాటి అని ధర్నా చేస్తే రత్నమాల, శోభ, ఉమా దేవి , మణి, కవిత, విమల కొల్లాపురం అరెస్టు అయ్యాము. గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో రాత్రి 9 గం॥ల వరకు ఉంచారు.

14-12-2010 కళింగ భవన్‌లో పొలిటికల్ జెఏసి సభకి సంఘీభావం తెలుపుతూ పాటలు పాడాను. మహిళా జెఏసిగా మద్దతు ఇచ్చాము.

17-1-2010 పాపన్నపేటలో 10 వేలమందితో తెలంగాణ సభకి వెళ్ళి మాట - పాటలతో ప్రజలను చైతన్యం చేసాను.

మెదక్ జిల్లా సిద్దిపేటలో ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణలో అమరుల స్థూపం నుండి 5

కి.మి 50 మంది కళాకారులతో కలిసి ర్యాలీగా వెళ్ళి 15 వేల మందితో సభను విజయవంతం చేసాము.

మెదక్ జిల్లా చేగుంట మండలం, నార్సింగి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 5 వేల మంది సభను ఉద్దేశించి ఆట, పాట, మాట నిర్వహించాను.

10-12-2010లో తెలంగాణ మహిళా జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియ ఏర్పాటు చేయాలని బతుకమ్మ ఆడుతూ పాటలు పాడుతూ ర్యాలీ తీసాము. దుండిగల్, కుత్భుల్లాపూర్ మండల గ్రామల్లో తెలంగాణ ధూం ధాంలో మల్లంపేట్, దూలపల్లిలో ప్రజలను పాటల ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించాము.

04-01-2010 ఉస్మానియా గర్జన రోజు వేదికపై ఆట-పాట నిర్వహించాము. 5 లక్షల విద్యార్థులు హాజరయ్యారు.

11-12-2010 నాడు ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల దీక్షకు సంఘీభావం చెపుతూ పాటలు పాడాను.

05-01-2010 నాడు కరీంనగర్ కమలాపూర్ సభల్లో (5 వేలమంది) పాల్గొని పాటలు పాడాను.

10-10-2010 పేట్ బషీరాబాద్‌లో కుత్భుల్లాపూర్‌లో పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో 10 వేలమంది సభలో ఆట-పాట నిర్వహించాము. మంచి స్పందన లభించింది.

పొలిటికల్ జెఏసి చైతన్య బస్సు యాత్రలో భాగంగా నల్గొండ, వరంగల్, కరీంనగర్ వెళ్ళాను.

రాత్రి, పగలు తేడా లేకుండా తెలంగాణ ఉద్యమంలో పనిచేసాను. ఒక సంఘటన నాకు బాగా గుర్తుంటది. ఓయూ విద్యార్థి 2010లో ఉరి వేసుకొని తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్‌లో "రాజకీయ నాయకులను నమ్మవద్దు, పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టాలని, తన శవయాత్ర గన్‌పార్కు వరకు జరపాలని" రాసాడు. 09-09-2009 రాత్రి తెలంగాణ ఇస్తామని మాట మార్చిన దొంగ సర్కారును నమ్మకండి అని సాయికుమార్ అనే బి.టెక్. చదువుతున్న విద్యార్థి రాసినాడు. మధ్యాహ్నం ఓయూ నుండి సాయికుమార్ (నల్గొండ జిల్లా) శవాన్ని గాంధీ దవాఖానాకు తీసుకపోయింద్రు. మధ్యానం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు శవాన్ని పోస్టుమార్టం చేయకుండా శవాన్ని తీసుకపోవడానికి పోలీసులు కుట్రలు చేసింద్రు. తల్లి, తండ్రి రాత్రి 11 గంటలకు వచ్చినంక శవపంచనామా చేసింద్రు.

సాయికుమార్ శవయాత్ర జరుగనీయకుండా చేసింద్రు. విద్యార్థులు, మేధావులు, నేను అందరం కలిసి కొట్లాడితే 108లో శవాన్ని తీసుకకపొమ్మని పోలీసులు చెప్పింద్రు. 108 వ్యానులో శవయాత్ర ఎలా చేయాలని కొట్లాడితే వ్యాను తెచ్చింద్రు. రాత్రి గాంధీ హాస్పిటల్ నుండి శవయాత్ర మొదలయింది. విద్యారాణిగారు, ఓయూ బాలమణి, ఇంకా ఐదుగురు మహిళలు ఒక కారులో కూర్చోని శవయాత్రలో పాల్గొన్నారు. నేను, అశోక్ అనే కళాకారుడు, ఇంకా కొందరు కళాకారులం పాటలు పాడుతూ శవయాత్ర ముందు రాత్రి 12 గంటలకు నడుస్తున్నాము. ఒక మఫ్టీ పోలీస్

వచ్చి మేడం మీరు కారులో కూర్చోండి అన్నారు. నేను నడుస్తాను ఫర్వాలేదు అన్నాను. పోలీసుల ప్లాను అర్థమయింది. శవయాత్ర సాగనీయకుండా శవాన్ని (వ్యానును) డైవర్ట్ చేసి యాత్రను భంగం చేయాలని పన్నాగం, 20 నిమిషాల నడువగానే మాపై లాఠీ జులిపించి సాయికుమార్ శవం ఉన్న వ్యానును తీసుకపోయింద్రు. మేము ఆ రాత్రి రోడ్డుపై పరిగెత్తి పరిగెత్తి ఇతరుల సహాయంతో గన్‌పార్కు చేరుకొని నివాళులు అర్పించి రాత్రి ఒంటరిగా 1 గంటకు ఇంటికి చేరాను. నేను ఇంటికి రామంతపూర్ వచ్చేముందు నా బండి వెనుక కొందరు మగవాళ్లు బండ్లపై నన్ను వెంబడించారు బండిని వేగంగా తీసుకొని గల్లీలలో తిరిగితిరిగి తప్పించుకొని ఇంటికి చేరాను. అర్థరాత్రి ఒంటరిని అయినా ధైర్యం మాత్రం తెలంగాణ ఉద్యమం నాకిచ్చింది. తెలంగాణ రావాలని అకాంక్ష నాలో ధైర్యాన్ని నింపింది.

పొలిటికల్ జెఏసి బస్సు యాత్ర ముగించుకొని 3 రోజులకు ఇంటికి వచ్చాను. అప్పుడే నాకు ఫోన్ వచ్చింది. ఇబ్రహింపట్నం నుండి తిరుమలేశ్ అనే విద్యార్థి (బి.టెక్) తెలంగాణ కోసం బలిదానం చేసుకున్నాడని, శవయాత్ర చేయడానికి ఎవరూ లేరని తెలిసింది. నేను ఎర్రని ఎండలో (46 డిగ్రీలు) 35 కిలోమీటర్లు టూవీలర్‌పై డ్రైవింగ్ చేసి ఇబ్రహీంపట్నం చేరుకొని ప్రెస్‌తో మాట్లాడి శవయాత్రను విజయవంతం చేయమని ప్రజలకు పిలుపు ఇస్తూ పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టాలని విద్యార్థుల త్యాగాలు స్మరిస్తూ, ప్రభుత్వ మొండివైఖరిని ఎండగడుతూ, విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేసాను. పోరాడుతూ తెలంగాణ సాధించుకుందామని నినదిస్తూ 1000 మందితో నా ఆధ్వర్యంలో రాస్తారోకో చేసాము. నేను ఎవరో అక్కడి ప్రజలకు తెలియదు. కాని ప్రజలందరు తెలంగాణ కోసం స్పందించి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఇంతమందిని జమకట్టి రాత్రి 10 గం॥ల వరకు అంత్యక్రియలు ముగించి ధైర్యంగా ఇంటికి చేరాను. ఈ సంఘటన నాకు తెలంగాణకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడేందుల మరింత స్ఫూర్తినిచ్చింది.

తేది 17-05-2011 నాడు జర్నలిస్టులు 'ఛలో ఢిల్లీ' పిలుపునిస్తే మే నెల ఢిల్లీ యాత్ర అంటే మండే ఎండలు సైతం అధిగమించి రెండు రోజులు నేను నా శిష్యురాలు ధనలక్ష్మి (మెదక్) కలిసి ఢిల్లీ వెళ్ళి జంతర్ మంతర్ దగ్గర ధర్నాలో పాల్గొని పాట పాడినాను.

సాయంత్రం ఢిల్లీలో జవహర్‌లాల్ యూనివర్సిటీలో విద్యార్థులు తెలంగాణకు మద్దతిస్తూ పెట్టిన సభలో ఆట-పాట ర్యాలీలో పాల్గొన్నాను. సభను కూడా జయప్రదం చేసాము.

నేను స్వచ్ఛందంగా అనేక కార్యక్రమాలకు వెళుతూ ఉంటాను. అడ్వకేట్ జెఏసి మీటింగులకు, జలమండలి, విద్యుత్తుసౌధ, ఆర్టీసి, ధర్నా, పొలిటికల్ జెఏసి, ఇతర ప్రజాసంఘాల, జర్నలిస్టుల యాత్ర, రోజూ కార్యక్రమాలలో పాల్గొన్నాను. ఇది అప్పటి నా దినచర్య.

ఒక రోజు రాత్రి 12 గంటలకు ఓయూలో బాయస్ హాస్టళ్లపై పోలీసులు కరెంటు తీసేసి లాఠీచార్జి చేస్తూ ఫైరింగ్ చేస్తూ చిత్రహింసలు పెడుతుంద్రు. గర్ల్స్ హాస్టల్ పిల్లలు అది చూసి వారిని రక్షించాలని పోయింద్రు. ఆడపిల్లలని చూడకుండా వాళ్ళను పోలీసులు కొట్టినారు.

ఫైరింగ్ చేసింగ్రు. చెట్టుకొకరూ, పుట్టకొకరూ అయ్యింగ్రు. ఆడపిల్లలను బూతులు తిడుతూ తరిమి తరిమి కొట్టారు. అది నేను టివిలో చూసి రాత్రి 2 గంటలకు ఓయూ గేటు దగ్గరకు వెళ్ళాను. నన్ను పోలీసులు ఐడి కార్డు కావాలని అడుగుతున్నారు. మా చెల్లెలుకు దెబ్బలు తగిలినాయి అని చెప్పాను. అయినా వింటలేరు. కొందరు విద్యార్థుల వచ్చి ఆ అక్క మా అక్క జలజ. పంపించండి అని గట్టిగా చెప్పింగ్రు. అప్పుడూ వింటలేరు. నేను పోలీసులతో వాగ్వివాదానికి దిగాను. రూల్స్ బాగా పాటిస్తున్నారు మా విషయంలో, కాని మా ఆడపిల్లలని మగపోలీసువాల్లు ఎందుకు కొట్టినారు. తిట్టినారు, స్పృహ కోల్పోయేట్టు చేసింగ్రు. ఆడపోలీసు చేసే పనిని మగవాల్లు ఎందుకు చేసింగ్రు. అయినా మా పిల్లలు ఏం తప్పు చేయలేదు కదా. ఎందుకు కొట్టింగ్రు ? అని గట్టిగా లొల్లిపెట్టిన. అప్పుడు నన్ను ఓయూ లోపలికి వెళ్ళనిచ్చారు. కరంటు తీసేసింగ్రు. లేడీస్ హాస్టల్ ముందు 50 మంది ఆడపిల్లలు ఉన్నారు. మీడియాకు ఫోన్ చేసి పిలిపించారు. విద్యార్థులతో మాట్లాడించాను. దవాఖానాలో స్వప్న అనే అమ్మాయికి బుల్లెట్ పడింది. చాలామంది స్పృహ కోల్పోయారు. రాత్రి స్వప్న దగ్గర ఉండి పోయాను. అందరిని పరామర్శించాను. వాళ్ల అవసరాలను తీర్చాను.

ఒక అర్ధరాత్రి ఓయూలో ఒక వరంగల్ విద్యార్థికి కాలు, వేలు, చెయ్యి (ఎడుమ) విరిగింది. దవాఖానాకు పోయినం. చేయి విరిగి ఉంది. చికిత్స మొదలుపెట్టలేదు. ఎందుకంటే డబ్బులు దవాఖానకు కట్టలేదని. అప్పుడే ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఫోన్ చేసింగ్రు. “బిడ్డా, టివిలో చూస్తున్నా. అందరికి దెబ్బలు తగిలినాయి. నీవు ఎలా వున్నావు కొడుకా” అన్నది తల్లి. అప్పుడు ఆ విద్యార్థి అమ్మ నేను బాగున్నా ఏదో పోలీసులు మమ్ములను బాధపెట్టవద్దని కట్టుకట్టుకుంటున్నాం. నీవు ఏమి బాధపడకు అని నచ్చచెప్పాడు. నా కండ్లలో నీళ్ళు తిరిగాయి. చేతులు విరిగి చేతంతా ఉబ్బింది. అవస్థ పడుతున్నా చేయంతా గుంజుతున్నా అది భరిస్తూ ఏ మాత్రం తన తల్లికి తెలువనీయకుండా బాధను గుండెలో దాచుకున్నాడే ఎంత సాహసం అని బాధపడ్డాను. ఆ విద్యార్థి వారం రోజులకు డిశ్చార్జి అయ్యిండు. తనకు దవాఖానలో కొన్ని అవసరాలు తీర్చాను. ఇంటికి ఆ విద్యార్థి వెళదామంటే డబ్బులు లేవు. కనీసం నా ఇంటికి ఒకసారి రా బాబు అని పిలిచాను. “లేదు మేడమ్ పోలీసులు బయటకు వెళితే అరెస్టు చేస్తున్నారు” అన్నాడు. కాని ఎలాగైనా ఆ విద్యార్థిని ఇంటికి తేవాలని టూ వీలర్ తీసుకొని సాయంత్రం 7 గంటలకు ఓయూ వెళ్ళాను. ఆ విద్యార్థిని నా బండిపై ఎక్కించుకొని కొంచెం దూరం రాగానే నా బండి వెనుకా ముందు పోలీసులు వచ్చారు. “మేడం నేను చెప్పలేదా? మా ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయి. అరెస్టు చేస్తారు. నా చదువు పాడవుతుంది” అన్నాడు. కాని నేను నా బండిని అక్కడ కొన్ని ఇండ్లు ఉన్న దగ్గర మళ్ళించాను. పోలీసులు వెళ్ళాక చిన్న చిన్న దారుల గుండా ఇంటికి వచ్చాము. భోజనం పెట్టాను. ‘మేడం నా తల్లి చేతివంట తిన్నట్టుంది’ అన్నాడు. కొందరి సహాయంతో అతనికి ఇంటికి వెళ్ళడానికి వైద్యానికి డబ్బులు సహాయం చేసి మళ్ళీ ఓయూలో వొదిలి వచ్చాను.

తెలంగాణ కోసం రాజీనామాలు చేసి ఎలక్షన్‌లో మనవాళ్ళు గెలిస్తే దేవునికి ప్రాణమిస్తనని మొక్కి ఓయూలో ఆత్మహత్య చేసుకున్న ఇషాంత్ రెడ్డి అంతిమయాత్ర ఓయూ నుండి మొదలైంది. లాఠీచార్జీ దెబ్బలు వడి, నా చెప్పులు తెగిపోయినయి, అలాగే మండు ఎండలో ఓయూ నుండి గన్‌పార్క్ వరకు నినదిస్తూ. అమరులను స్మరిస్తూ పాటలు పాడుతూ నడిచాను. ఒక లక్షమంది స్వచ్ఛందంగా ఇషాంత్‌రెడ్డి అంతిమయాత్రకు తరలివచ్చారు. ఈ యాత్రను భగ్నం చేయడానికి (పోలీసులు) ఎన్ని ప్రయత్నాలు చేసినా కట్టుదిట్టంగా ప్రజలు యాత్రను విజయవంతం చేసారు. స్వచ్ఛందంగా బందు నిర్వహించారు. ఈ యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది. నిస్వార్థంగా, శాంతియుతంగా, ప్రజాస్వామికంగా సాగే న్యాయమైన ప్రజాపోరాటాలు అంతిమంగా విజయాలు సాధిస్తాయనేది జగమెరిగిన సత్యం.

ఏది ఏమైనా నా జీవితాన్ని కోల్పోయిన. ఉద్యమాలలో 15 సంవత్సరాల క్రితం పనిచేయడానికి వెళ్లినందుకు నేను పుట్టిన అగ్రకులం నన్ను వెలివేసింది. ఉద్యమాలలో నేను జీవితాన్ని కోల్పోయిన ఒంటరిని. అయినా నా తెలంగాణ 55 సంవత్సరాల మోసం ముందు నాకు జరిగిన అన్యాయం చిన్నది అనుకొని ఉద్యమంలో పాల్గొన్న. 69లో దాదాపు 360మంది, 2009 నుండి 1200 మంది అమరులయ్యారు. అయితే నీరు, భూమి, ఉద్యోగాలు, వనరులు కోల్పోయిన రైతులు, ఉద్యోగులు, వృత్తులవారు, బతకపోయి బొంబాయిలో సచ్చినవాల్లు పరోక్షంగా వేలాదిమంది ఉంటారు. ఈ కుట్రలు, కుతంత్రాలు, స్వార్థ రాజకీయాల పుణ్యమా అని ఈ నా తెలంగాణ వేలమంది బిడ్డలని కోల్పోయింది. ఆడపిల్లలను సాదలేక అంగట్లో అమ్మేసిన వాళ్లు, ఆడపిల్లలను సాదలేక కడుపులోనే సంపిన వాళ్ళు ఎందరో. తెలంగాణ తల్లుల గుండెకోత కన్న నా గుండెకోత చిన్నదే కదా! తెలంగాణ తల్లి తన బిడ్డలను (ఆడ) పోగొట్టుకొనిపడే బాధ గురించి పాట రాసిన. అందుకే నా శ్రమతో నేను బతుకుతూ నా తల్లి తెలంగాణ పోరాటస్ఫూర్తితో అన్యాయం ఎక్కడ జరిగినా తెలంగాణ విముక్తికై పోరాడుతున్నారు. అయితే దురదృష్టవశాత్తు ఆడవాళ్లను మాట్టాడనియ్యరు. పాట పాడనియ్యరు. ఆడవాల్ల పోరాటాలను గుర్తించరు. అక్కడ కూడా పోరాడాలె. తెలంగాణ అస్థిత్వంకై పోరాడాలి. మహిళగా నా అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి పోరాడాలి. వేదికలమీద మాట్లాడడానికి, పాడటానికి పోరాడి సాధించుకుంటాను. నా జీవితమే పోరాటం, అందులో ఇదొక భాగం. నా పాటకు మాటకు నా పోరాటాలకు తెలంగాణ పోరాటంలో స్వచ్ఛందంగా తరలివచ్చిండ్రు. తెలంగాణ సాధించడం కోసం ఎన్నో ప్రయాసల కోర్చిండ్రు. నేను కూడా నా పాట, ఆట తెలంగాణకు అంకితం చేస్తున్న. ఇక ముందు కూడా నా ఉద్యమ ప్రస్థానం సాగుతూనే ఉంటుంది.



# బాలవీరుడు

స్నేహ
*అడ్వకేట్, మహబూబ్‌నగర్*

అందరిలాగే నేను కూడా 'సాగరహారం' వెళ్ళిన.అందర్నీ గమనిస్తు నడుస్తున్న. ఒక దగ్గర ఓ చిన్నపిల్లవాడు కన్పిచ్చిండు.తొమ్మిది, పదేళ్ళు ఉంటయేమో! "ఇంత చిన్న పిల్లగానివి, ఇక్కడికెందుకొచ్చినవ్?"అన్న ఆరా తీస్తు.'అమ్మ నాయినతో వచ్చినవా' అన్న. "అక్కా! నేను అనాధని. అమ్మా నాన్న ఎవ్వరు లేరు. నాకు తెలివి వచ్చినప్పటికి నన్ను ఎవరో పనిలో పెట్టింద్రు.నేను ఇరానీ హొటల్లో పనిచేస్తున్న . మా హొటలు సారు మంచోడు. నాకు అన్నం, గుడ్డు, అప్పుడప్పుడు చికెన్ కూడ పెడ్తడు. టీ, బిస్కట్లు ఎన్నిసార్లు తాగినా, తిన్నా ఏమనడు.పనిమాత్రం మంచిగ చేయాలె. లేకపోతే, కోపంవస్తది. కొడ్తడు. నాకు అమ్మా, నాన్న మా హొటల్ సారే – అన్నంపెట్టేటోళ్ళు కొడ్తే ఏం తప్పు లేదు కదక్కా. కాని నాకు కోపం వచ్చి అలిగి ఎల్లిపోయి ఓ ఆంధ్రా హొటల్లో కుదిరిన. రెండురోజులు చూసిన. పని మస్తుగ చేపిస్తుండు.పయి నొప్పులయి ఏడుస్తుంటే కొట్టి నన్ను బైటకు ఎల్లగొట్టిండు. మల్ల మా పాత సారు దగ్గరికే ఇరాని హొటల్‌కు వెళ్ళిన. నన్ను సూడంగనే సారు బుజాలమీద చెయ్యేసి "అరె, అలిగి పోనీకె నీకు అమ్మ లేదు కదరా! అలిగి ఆంద్రోని దగ్గరికి పోతె ఇట్లనె వుంటది పోవాకు. నాకు కోపం వస్తది తప్పే. అన్నం పెట్టే అమ్మయిన కొడ్తది కదరా, ఇంకెక్కడి పోవాకు. నాకాడనే వుండు" అంటు డాక్టరు దగ్గర సూపిచ్చి మందులేసిండు అని గుక్క తిప్పుకోకుండా చెప్పిండు.

"ఏమన్నా చదువుకున్నావా" అడిగాన్నేను. 'సదువుకున్నా ఉద్యోగాలు లేవంట కదక్కా! తెలంగాణ వస్తే సదువుకోవచ్చు, ఉద్యోగం చేయొచ్చు అని మా హొటల్ సారు చెప్పిండు" అన్నడు. తర్వాత తెలిసింది వాని తల్లితండ్రులు పంటలు చేతికి రాక ఆత్మహత్య చేసుకున్నరని. ఊరేగింపుల వాన్ని కూడ పోలీసులు కొట్టినట్టున్నరు. అంగీపై రక్తపు మరకలు కన్పిస్తున్నై. 'అక్కా – తెలంగాణ కోసం ఉరికి ఉరికి పోలీసులనుండి తప్పించుకొని వచ్చిన అక్కా తెలంగాణ వస్తే నాలాంటోళ్ళ బతుకు బాగయితయి కదా అక్కా – తెలంగాణ కావాలె అక్కా ఎట్లయినా" అన్నడు. ఇంతలో నాతో పాటు వచ్చిన మహిళా జె.ఎ.సి స్నేహితురాళ్ళు పిలుస్తుంటే అటుపక్క వెళ్ళిన. శాంత టీచరుతో పాటు మరికొందరు స్కూలు టీచర్లకు లాఠీ దెబ్బలు తగిలాయని తెలిసి మేం ఆందోళనతో అటువైపు పరుగులు తీసినం. ఇంతల ఆ బాల వీరుడు గుర్తొచ్చి వెనక్కి తిరిగి చూసిన. కన్పించలేదు. ఉవ్వెత్తున ఎగుస్తున్న నినాదాల హొరు మాత్రం విన్పిచ్చింది.

# ఉద్యమాల బాటలో నా అనుభవాలు

*నంది నిర్మల*
*మెదక్*

నేనుండే వెంటాపురంలో (అల్వాల్ సమీపము) అనేకమార్లు, కూలీలు తాగునీటి కొరకు పబ్లిక్ నల్లాలకు వచ్చేవారు. ఆ కూలీలందరూ ప్రతిరోజూ నీళ్ళు పట్టుకోవడానికి రావటం, అక్కడి కాలనీ ఇండ్లలో ఉండే ఆంధ్రావాళ్ళకు అయిష్టంగా ఉండేది. దీనికి వారు ఆటంకపెట్టడం, గొడవలుగా మారుతుండేది.

ఇది నేను ప్రతిదినము గమనించి, దానిని ఒక సమస్యగా గ్రహించి, కూలీలతో వివరాలు సేకరించగా వారందరు మెదక్ జిల్లాలోని సింగూరు ప్రాజెక్ట్ నిర్మాణము వలన భూములు కోల్పోయి, పునరావాసము లేక ఇక్కడ గుడిసెలు వేసుకొని కూలీలుగా బతికేవారని తెలిసినాది. వారు సింగూరు నీరు (మంజీరానది నీరు) పబ్లిక్ నల్లాలో వస్తుంటే ఆంధ్ర సెట్లర్స్ వారిని నీళు ్ళ తాగకుండా అవరోధించటము నాకు బాధ కలిగించినది. దీని మూలమేమిటి, మూలసమస్యలు ఏమిటని తెలసుకొనే కూతూహలం కొద్దీ, నేను ఒక ఆర్గనైజేషన్ ద్వారా పనిచేయవలెనని, తెలంగాణ స్టడీఫోరంలో సభ్యత్వం పొంది తదుపరి తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ ద్వారా సింగూరు ప్రాజెక్టు వివరాలలోకి వెళ్ళి అక్కడి ప్రాంతాలన్నీ చూచి, బాధితులను కలిసి, చర్చా వేదికల, సమావేశముల ద్వారా అన్యాయాలను, ప్రభుత్వము మరియు ప్రజల దృష్టికి తేవటమైనది. ఈ సందర్భంగా నా అనుభవాలు ఈ విధంగా ఉన్నాయి.

సింగూరు ప్రాజెక్టు మెదక్ జిల్లాలో మంజీర నదిపై చేసిన నిర్మాణము, మంజీర గోదావరి నదికి ఉపనది. మెదక్ జిల్లా గోదావరి నది బేసిన్‌లో ఉన్నది. నదులనీరు ఉపయోగంలో ఒక నది బేసిన్‌లో ఉన్న ప్రాంతములోనే ఆ నది నీరు వాడవలెను. మరో నది బేసిన్‌లోకి తరలించకూడదు. ఆంధ్రుల దోపిడి విధానాలకు ప్రతీకగా, మెదక్ జిల్లాలోని గోదావరి బేసిన్‌లో ఉన్న మంజీర నీరును కృష్ణా బేసిన్‌లో ఉన్న హైద్రాబాద్‌కు తరలించినారు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధము. అనైతికము అని తెలిసినది. దీనివల్ల మెదక్ జిల్లాలోని లక్షలాది ఎకరాల భూములు నీటి పారుదులకు నోచుకోక ఎడారులగా మారినవి.

సింగూరు అనకట్ట చాలా ఎత్తుకు పెంచటం వలన మెదక్ జిల్లాలోని అనేక గ్రామాలు ముంపుకు గురిఅయినవి, వ్యవసాయ భూములు నీట మునిగినవి, అనేక గ్రామాల ప్రజలు నివాసం కోల్పోయిరి. ఇవి మౌలికసమస్యలు కాగా, ప్రభుత్వము నిర్వాసితులకు పునరావాసం కల్పించలేదు. కోల్పోయిన భూమికి సముచిత నష్టపరిహారం ఇవ్వలేదు. నిర్వాసితులకు పని కల్పించలేదు. వారి పిల్లలకు చదువు ఆరోగ్య సౌకర్యాలు కల్పించలేదు. వీళ్ళందరు ఇతర ప్రాంతాలకు కూలీలుగా వెళ్ళి పొట్టపోసుకుంటున్నారు. అనేకమంది కూలీ దొరకక జీవనం గురించి అక్రమ జీవనం ఎంచుకున్నారు. ఈ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల అక్కడ ఇళ్ళలోకి అనేక విషసర్పాలు చేరి, నివాసితులను కాటేసి చంపినవి, విషక్రిములు కరిచి మనుషులు చనిపోయిన ఉదంతములెన్నో ఉన్నవి.